

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 277 మంగళవారం 06 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్ధత ఏర్పడింది

- భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య
- ఈయూ ఒప్పందాన్ని విజయవంతమైన ఉదాహరణగా చూపిన ఆర్థిక మంత్రి

గ్రామీణ తాగునీటి కష్టాలకు చెక్

- వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా?: చంద్రబాబు
- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో 'అమరజీవి జలధార' పథకం
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 90 లక్షల కుటుంబాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- రాయలసీమను హార్టికల్చర్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని హామీ



అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ దశ, దిశ మార్చడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రొద్దుటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి ఇక్కడి నుంచే పొద్దుపొడుపు అవుతుందని అన్నారు. ఈ సభ వేదికగా రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్ 2.0) పథకానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి - మిగతా3లో



వివేకా హత్య కేసులో జగన్ మౌనం నేరాంగీకారమే

- కడప టికెట్ కోసం రూ.40 కోట్ల సుపారీ ఇచ్చారని జగన్‌పై తీవ్ర ఆరోపణలు
- రాయలసీమ, ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు
- పల్లె పండుగ 3.0, జలజీవన్ మిషన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ

అమరావతి

సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు సంస్థలన్నీ ఆధారాల తో తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మౌనం వహిం చడం ఆయన నేరాన్ని అంగీకరించడమేనని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కడప ఎంపీ టికెట్ కోసం ఏకంగా రూ.40 కోట్ల - మిగతా3లో



చట్టం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలి

- న్యాయంలో మానవీయ కోణం కీలకం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- న్యాయవ్యవస్థ పనితీరుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- చట్టం అందరికీ అర్థమయ్యేలా ఉండాలని, న్యాయంలో కరుణ కీలకం అని స్పష్టం
- ముగ్గురు హైకోర్టు చీఫ్ జస్టిస్‌లను సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా నియమించిన కేంద్రం

ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై ప్రత్యేక దృష్టి

- ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం
- భారీ పెట్టుబడులను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంపై ప్రభుత్వం దృష్టి సారించింది
- ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది
- సుమారు రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు 10.79 లక్షల మందికి ఉపాధి అవకాశాలు



నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట



- 2029 నాటికి 4-స్టార్.. ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు!
- ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం
- 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం
- ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన

అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా చేరుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్-స్టార్ - మిగతా3లో



ఇది అస్థిరత యుగం

- కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది'
- కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- ప్రపంచం ఘర్షణలు, టారిఫ్స్ అస్థిరతతో ఫ్లక్స్ యుగంలోకి వెళ్తోందన్న జైశంకర్
- భారత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటుందని ఆశాభావం
- రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు చర్చలు, దౌత్యమే మార్గమని చెప్పిన విదేశాంగ మంత్రి

రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం
- గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ
- పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడి
- ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ



అమరావతి

"యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. రాయలసీమ అభివృద్ధికి అవసరమైన విధంగా మాట్లాడుతున్నా. గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం" అంటూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ పౌరుషాన్ని ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గొడవలకు, పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ఈ నేల రూపురేఖలను అభివృద్ధి పథంలో మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.30,156 కోట్ల విలువైన 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీద ఈ బృహత్తర - మిగతా3లో



భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

- ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం
- స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్
- గ్లోబల్ గవర్నెన్స్, డిప్లొమాసీలో భారత్ కీలక శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు
- 2027 లో జెనీవాలో నిర్వహించే గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్ భాగస్వామ్యాన్ని కోరిన గై పార్మిలిన్

గ్రామీణ తాగునీటి కష్టాలకు చెక్

-మొదటిపేజీ తరువాయి



ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ, పలు కీలక అంశాలపై ప్రతిపక్ష నేతకు సవాల్ విసిరారు. సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ రోజు ప్రొద్దుటూరులో ఈ బృహత్కార్యక్రమాన్ని ప్రారంభించాం. తెలుగు జాతి కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి స్ఫూర్తితో ఈ పథకానికి 'అమరజీవి జలధార' అని పేరు పెట్టాం. నీళ్లు తాగిన ప్రతిసారీ ఆయన త్యాగం గుర్తుకురావాలి. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 3 కోట్ల 30 లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. మహిళల నీటి కష్టాలు తీరడంతో పాటు వారి శ్రమ, సమయం, ఖర్చు ఆదా అవుతాయి" అని వివరించారు. గత ప్రభుత్వం కేంద్రం నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని, ఇతర రాష్ట్రాలు వేల కోట్లు వినియోగించుకుంటే, గొడ్డలి పార్టీ కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు.

రాయలసీమ దశ మార్చేస్తాం.. రత్నాల సీమగా తీర్చిదిద్దుతాం

రాయలసీమ అభివృద్ధిపై తనకున్న దార్శనికతను వివరిస్తూ, "ఒకప్పుడు కరువు సీమ, రాళ్ల సీమగా పిలిచిన ఈ ప్రాంతాన్ని రత్నాల సీమగా, దేశంలోనే అగ్రగామిగా నిలబెడతాం. మదనపల్లెలో లక్ష కోట్ల రూపాయలతో ప్రపంచానికి ఒక హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసే కార్యక్రమానికి ఇప్పటికే శ్రీకారం చుట్టాం. రెండేళ్లలో రూ.24,000 కోట్లు ఖర్చు చేశాం. గొడ్డలి పార్టీ ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. తేడా మీరే గమనించండి" అని అన్నారు. "రాయలసీమలో కేవలం హార్టికల్చర్ మాత్రమే కాదు, రాబోయే రెండేళ్లలో నెలకు రెండు శాటిలైట్లను ఇక్కడి నుంచే ప్రయోగించేలా స్పేస్ టెక్నాలజీ, పుట్టపర్తి నుంచి శత్రుదేశాల గుండెల్లో వణుకు పుట్టించే ఐదో తరం ఫైటర్ జెట్‌లను తయారు చేసే ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, స్టీల్, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి ఎన్నో పరిశ్రమలు రానున్నాయి. ఒకప్పుడు స్వర్ణగిరిగా పిలిపించుకున్న జొన్నగిరిలో మళ్లీ బంగారు గనులు వచ్చాయి. రాయలసీమ సత్తా ఇది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయి. బుల్లెట్ రైళ్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ తయారీ పరిశ్రమ కూడా ఇక్కడికే వస్తుంది. ఈ ప్రాంత యువత బుల్లెట్‌లా దూసుకుపోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

పవన్ కల్యాణ్ నాయకత్వంలో పల్లెల ప్రగతి

కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పనితీరును చంద్రబాబు ప్రశంసించారు. "నా మిత్రుడు పవన్ కల్యాణ్ గ్రామీణాభివృద్ధికి కొత్త రూటు వేశారు. మరెక్కడా లేని విధంగా పవన్ కల్యాణ్ రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామసభలు పెట్టించారు. ఆయన నాయకత్వంలో రెండున్నర దశాబ్దాల తర్వాత 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. పంచాయతీలకు రూ.4,136 కోట్ల నిధులు విడుదల చేయించాం. లక్షకు పైగా పంట కుంటలు, గోకులాలు ఏర్పాటు చేశారు. ఆయన నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం ఐదేళ్లలో రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నాం" అని ప్రకటించారు.

గొడ్డలి పార్టీకి సూటి ప్రశ్నలు.. ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలి

ఈ క్రమంలో గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. "ఈ కడప గడ్డ, ప్రొద్దుటూరు నుంచే సవాల్ విసురుతున్నా. వివేకానంద రెడ్డి హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారు ఎవరో తేలిపోయింది. రూ.40 కోట్ల సుపారీ గుట్టు విప్పింది. దీనిపై సమాధానం చెప్పే ధైర్యం ఉందా? లిక్కర్ స్కామ్‌లో వేల కోట్లు దోచిన అంతిమ లబ్ధిదారు కూడా నువ్వేనని అన్ని వేళ్లూ నీ వైపే చూపిస్తున్నాయి. సమాధానం చెప్పగలవా?" అని నిలదీశారు. "ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు చేసి యువత జీవితాలతో ఆడుకున్నారు. ఇసుకను దోచుకున్నారు. మేము అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానం తెచ్చాం. మద్యం ధరల విషయంలోనూ పారదర్శకంగా ఉన్నాం. కానీ, వాళ్లు నేరాలు చేసి, ఆ నెపాన్ని ఎదుటివారిపై రుద్దడమే పనిగా పెట్టుకున్నారు. అదే వారి డీఎన్ఏ. వారికి అభివృద్ధి సిద్ధాంతం కాదు, కుట్రలు, హింసా రాజకీయాలే వారి సిద్ధాంతం" అని దుయ్యబట్టారు.

ప్రొద్దుటూరుకు వరాలు.. స్థానిక సమస్యలకు పరిష్కారం

స్థానిక ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి కోరిక మేరకు ప్రొద్దుటూరు అభివృద్ధికి పలు వరాలు ప్రకటించారు. డ్రైనేజీల నిర్మాణం కోసం రూ.35 కోట్లు, కొర్రపాడు రోడ్డు విస్తరణకు రూ.8 కోట్లు తక్షణమే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ మార్కెట్ రీమోడలింగ్ పనులను త్వరలోనే పరిష్కరిస్తామని, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజోలి, అలగనూరు రిజర్వాయర్ల పనులను కూడా పూర్తి చేసి సాగునీటి సమస్యను తీరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు

చివరగా, ప్రజల మద్దతును కోరుతూ, "కేంద్రంలో మోడీ గారి నాయకత్వంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలనతో డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ వేగంతో దూసుకెళ్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే, ట్రిపుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది. అప్పుడు అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కుట్ర రాజకీయాలను తిప్పికొట్టి, అభివృద్ధికి పట్టం కట్టండి," అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సభకు హాజరైన ప్రజల ఉత్సాహాన్ని చూసి, వారికి ధన్యవాదాలు తెలుపుతూ, "భారత్ మాతా కీ జై, తెలుగు తల్లికి జై" నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు.అభ్యర్థులను గెలిపిస్తే, ట్రిపుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది. అప్పుడు అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కుట్ర రాజకీయాలను తిప్పికొట్టి, అభివృద్ధికి పట్టం కట్టండి," అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సభకు హాజరైన ప్రజల ఉత్సాహాన్ని చూసి, వారికి ధన్యవాదాలు తెలుపుతూ, "భారత్ మాతా కీ జై, తెలుగు తల్లికి జై" నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు.

రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

తాగునీటి పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని పవన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3.27 కోట్ల మంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో 24,601 ఆవాసాల్లో 50,315 పనులను ఈ పథకం కింద చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'హర్ ఘర్ జల్ – జలజీవన్ మిషన్'కు 2019-24 మధ్య అధికారంలో ఉన్న ప్రభుత్వం తూట్లు పొడిచింది. రూ.26,000 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు పంపి, ఐదేళ్లలో కేవలం రూ.2,700 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. ప్రజల తాగునీటి కష్టాలను ఏమాత్రం పట్టించుకోలేదు" అని దుయ్యబట్టారు. 2024లో ఈ పథకం ముగిసిపోవాల్సిన తరుణంలో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు సి.ఆర్. పాటిల్, నిర్మలా సీతారామన్‌లను కలిసి విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. వారి సహకారంతో ఈ పథకాన్ని 2028 వరకు పొడిగించుకుని, పనులను వేగవంతం చేశామని తెలిపారు. "గత ప్రభుత్వం ఖర్చు చేయగా మిగిలిన పనులతో పాటు, ఇప్పటికే మేము రూ.4,500 కోట్ల విలువైన పనులను పూర్తి చేశాం. మీరు మాపై ఉంచిన నమ్మకమే మాకు శ్రీరామరక్ష" అని పవన్ పేర్కొన్నారు. తమది కక్షసాధింపుల ప్రభుత్వం కాదని, ప్రజాభివృద్ధిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుందని పవన్ స్పష్టం చేశారు. "దశాబ్దాలుగా తాగునీటి సమస్యతో అల్లాడుతున్న పులివెందుల నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పథకాలకు రూ.280 కోట్లు కేటాయించి 7 మండలాల్లోని 299 గ్రామాలకు నీరందిస్తున్నాం. అలాగే, వైసీపీ ఎంపీ ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, పాడేరు నియోజకవర్గాల్లో రూ.2,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. మాకు పార్టీలు కాదు, ప్రజల సమస్యలే ముఖ్యం" అని ఉద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో తమ పార్టీకి మద్దతిచ్చారనే కారణంతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని తాళ్లమాపురం గ్రామ ప్రజలను నాటి శాసనసభ్యుడు తీవ్రంగా అవమానించారని, వారి వినతిపత్రాన్ని కళ్లెదుటే నలిపి పడేశారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాల అభివృద్ధి కోసం తక్షణమే రూ.3.5 కోట్లతో సీసీ రోడ్లు, తాగునీటి పథకాలను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకటించారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మౌలిక వసతులను కల్పిస్తున్నామని గణాంకాలతో వివరించారు. "రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2024 వరకు నిర్మించిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్ల సామర్థ్యానికి అదనంగా 50 శాతం నుంచి 175 శాతం వరకు కేవలం ఈ ఐదేళ్లలోనే నిర్మించబోతున్నాం" అని తెలిపారు. నీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత అయితే, దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో జగన్ మౌనం నేరాంగీకారమే

-మొదటిపేజీ తరువాయి

సుపారీ ఇచ్చి సొంత కుటుంబాన్నే బలితీసుకున్న చరిత్ర జగన్‌ది కాదా అని సూటిగా ప్రశ్నించారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలు దర్యాప్తును వేగవంతం చేస్తుంటే, సమాధానం చెప్పలేక జగన్ ముఖం చాటేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని ఈ కేసును నీరుగార్చారని, పులివెందులలోకి కేంద్ర దర్యాప్తు అధికారులు రాకుండా అడ్డుకున్నది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన ఆరోపించారు.

అభివృద్ధి, సంక్షేమంలో కూటమి ప్రభుత్వం పరుగులు

ఒకవైపు వైసీపీ విధ్వంసకర రాజకీయాలకు పాల్పడుతుంటే, తమ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసి 61.60 లక్షల కుళాయిల ద్వారా 27.36 లక్షల కుటుంబాలకు తాగునీరు అందించే 'జలజీవన్ మిషన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. 'పల్లె పండుగ 3.0' కింద రూ.1,185 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు, మినీ గోకులాలు, మ్యూజిక్ డ్రెయిన్ల నిర్మాణం ముమ్మరంగా సాగుతోందన్నారు. పీఎంఏవై గ్రామీణ్ 2.0 ద్వారా రాష్ట్రంలో రూ.7,170 కోట్లతో పేదలకు మూడు లక్షల పక్కా ఇళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం సెంటున్నర స్థలం పేరుతో భూదందాలకు పాల్పడితే, తాము పారదర్శకంగా సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

రాయలసీమ సాగునీటి కష్టాలను తీర్చడానికి ఎన్టీఆర్ హంద్రీ-నీవా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే, చంద్రబాబు తన పాలనలో నిధులు కేటాయించి కుప్పం వరకు కృష్ణా జలాలను తీసుకువచ్చారని రాంప్రసాద్ రెడ్డి గుర్తుచేశారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాను కలుపుకొని పది జిల్లాలను 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. హైదరాబాద్‌లో ఐఎస్‌బీని ఏర్పాటు చేసిన స్ఫూర్తితో, మంత్రి నారా లోకేశ్ చొరవతో దేశంలోనే తొలిసారిగా 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'ను రాష్ట్రానికి తీసుకువస్తున్నామని వెల్లడించారు.

స్థానిక ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట

తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బీసీలకు అండగా నిలుస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు, అధిక స్థానాలను కేటాయించడానికి కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో దౌర్జన్యాలతో స్థానిక సంస్థలను కైవసం చేసుకున్నారని, ఇప్పుడు చట్టబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని అన్నారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలన, అభివృద్ధి, మెరుగైన శాంతిభద్రతలే తమకు శ్రీరామరక్ష అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి చంద్రబాబుకు ఘన విజయాన్ని కానుకగా అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

పాఠశాలలన్నింటినీ టూ-స్టార్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రస్తుత విద్యా సంవత్సరంలోగా జీరో-స్టార్ రేటింగ్ ఉన్న పాఠశాలలన్నింటినీ కనీసం వన్-స్టార్ స్థాయికి చేర్చాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను 4-స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, కనీసం వెయ్యి పాఠశాలలను 5-స్టార్ స్థాయికి చేర్చేలా పటిష్ఠ ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 "లీప్ స్కూళ్లను" అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 1,685 వన్-స్టార్... 15,618 టూ-స్టార్... 19,099 త్రీ-స్టార్... 7,172 ఫోర్-స్టార్ పాఠశాలలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పురోగతిపై డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలని లోకేశ్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయిలో కంప్యూటర్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అకడమిక్ సంస్కరణలు పూర్తయినందున, ఇకపై అధికారులు, ఉపాధ్యాయులు పూర్తిగా అభ్యసన ఫలితాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకో వాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) ద్వారా ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ స్కీమ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. నిరుద్యోగ యువతను "నైపుణ్యం పోర్టల్" పరిధిలోకి తీసుకువచ్చి, ఏఐ సాంకే తికత ద్వారా వారికి ఇంటర్న్‌షిలు నిర్వహిం చాలన్నారు. సీడాప్, ఓంక్యాప్‌ల ద్వారా జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మానవ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈవో నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈవో నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై ప్రత్యేక దృష్టి



రాష్ట్రానికి వచ్చిన భారీ పెట్టుబడులను కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించిన 388 ప్రాజెక్టుల వల్ల సుమారు 14 లక్షల కోట్ల పెట్టుబడులు, 10,79,000 మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. విశాఖపట్నం భాగస్వామ్య సదస్సుకు ముందే కనీసం 75 నుంచి 80 శాతం ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేయాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేస్తూ పెట్టుబడిదారులకున్న అడ్డంకుల్ని తొలగించే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు ఉపాధి

రాష్ట్రంలో ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టుల్లో పరిశ్రమలు, వాణిజ్య రంగానికి చెందినవే అత్యధికంగా ఉన్నాయి. ఈ శాఖకు సంబంధించి 110 ప్రాజెక్టుల ద్వారా 4,91,000 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. వీటి ద్వారా 3,52,000 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు ప్రతిపాదించాయి. విద్యుత్ శాఖ పరిధిలో 97 ప్రాజెక్టులు, 4,15,000 కోట్ల పెట్టుబడులతో 4,74,000 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఐటీ శాఖకు చెందిన 83 ప్రాజెక్టుల ద్వారా 4,60,000 కోట్ల పెట్టుబడులతో 2,06,000 మందికి ఉపాధి రానుంది. పర్యాటక రంగంలో 63 ప్రాజెక్టుల ద్వారా 13 వేల కోట్ల పెట్టుబడులతో 22 వేల ఉద్యోగాలు ప్రతిపాదించారు.

ఐ అండ్ ఐ పరిధిలో 5 ప్రాజెక్టులు12 వేల కోట్లతో 8 వేల మందికి, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని 30 ప్రాజెక్టులు 15 వేల కోట్లతో 17 వేల మందికి ఉపాధి కల్పించనున్నాయి. మొత్తం ఎస్ఐపీబీ ఆమోదించిన పెట్టుబడుల్లో పరిశ్రమలు, ఐటీ, నెడ్‌క్యాప్ ప్రాజెక్టుల వాటానే 98 శాతంగా ఉంది. మొత్తం పెట్టుబడుల్లో పరిశ్రమలశాఖ 35 శాతంతో మొదటి స్థానంలో ఉంది. ఐటీ రంగం 33 శాతం, నెడ్‌క్యాప్ 30 శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గత నెలలో జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన 29 ప్రాజెక్టులను మినహాయిస్తే అంతకుముందు జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా 359 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చారు. వీటిలో 179 ప్రాజెక్టులు శంకుస్థాపన లేదా ఆ తర్వాతి దశల్లో ఉన్నాయి. మరో 180 ప్రాజెక్టులు ప్రభుత్వ జీవోలు, భూసేకరణ ప్రక్రియ దశలో ఉన్నాయి.

"మేము ఇతర రాష్ట్రాల కంటే వేగంగా అనుమతులను మంజూరు చేస్తున్నాము. ఉదాహరణకు గూగుల్ డేటా సెంటర్ కోసం 'ప్రీ-ఫ్యాబ్' (యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి మేము ఫిబ్రవరిలోనే అనుమతులు జారీ చేశాము. భూమికి సంబంధించిన అనుమతులు, పర్యావరణ అనుమతి (జుజ)ఇతర అవసరాలకు సంబంధించిన అనుమతులు కూడా అంతే వేగంగా మంజూరు చేశారు. ఫలితంగా ఆ ప్రీ-ఫ్యాబ్ యూనిట్ నవంబర్‌లో ప్రారంభం కానుంది. భూమి అందుబాటులో ఉన్న చోట మేము వెంటనే దానిని కేటాయిస్తాము. అయితే భూసేకరణ అవసరమైన సందర్భాల్లో కొంత జాప్యం జరుగుతుంది. మేము 9,000 ఎకరాల పట్టా భూమిని సేకరించాలని యోచిస్తున్నాము. ఇందుకోసం రూ.2,500 కోట్ల రుణం తీసుకుంటున్నాం" - యువరాజ్, పరిశ్రమల శాఖ కార్యదర్శి

గ్రౌండింగ్‌కు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యం : నవంబర్‌లోగా ఈ ప్రాజెక్టుల్లో 75 శాతం గ్రౌండింగ్ చేయించడమే అధికారుల లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం శంకుస్థాపన దశకు చేరుకున్న ప్రాజెక్టుల సంఖ్య 46గా ఉంది. మరో 104 ప్రాజెక్టుల్లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 11 ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికాగా 18 ప్రాజెక్టులు ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించాయి. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన దశలో 123 ప్రాజెక్టులు ఉండగా 57 ప్రాజెక్టులు భూసేకరణ ప్రక్రియలో ఉన్నాయి. 75 శాతం గ్రౌండింగ్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే భూసేకరణ, ఉత్తర్వుల దశలో ఉన్న ప్రాజెక్టుల్లో మరో 90 ప్రాజెక్టులను శంకుస్థాపన దశకు తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు.

పెట్టుబడి ప్రాజెక్టుల నిర్మాణంలో అనుమతుల కారణంగా జాప్యం లేకుండా ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. భూముల యాజమాన్య హక్కులు పూర్తిగా చేతికి వచ్చిన తర్వాతే అనుమతులు ఇచ్చే పాత విధానానికి భిన్నంగా భూసేకరణ ప్రక్రియకు ముందే అవసరమైన అనుమతులు అందిస్తోంది. భూసేకరణ జరుగుతున్న సమయంలోనే పర్యావరణ అనుమతులు, భవన నిర్మాణాలకు ప్లాన్ అప్రూవల్స్ వంటి ప్రక్రియలను వేగంగా పూర్తి చేస్తోంది. భూములు అందుబాటులో ఉన్నచోట వెంటనే కేటాయింపులు చేయాలని అధికారులు చర్యలు చేపడుతున్నారు. తద్వారా భూములు అప్పగించిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఏర్పడుతోంది. ఈ విధానంతో ప్రాజెక్టులు అనుమతుల దశలోనే ఎక్కువ కాలం నిలిచిపోకుండా గ్రౌండింగ్‌కు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

పనుల పురోగతి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుమతులు వేగంగా ఇస్తున్నామని పరిశ్రమలశాఖ చెబుతోంది. గూగుల్ డేటా సెంటర్ కోసం ప్రీఫ్యాబ్ యూనిట్ ఏర్పాటుకు ఫిబ్రవరిలోనే అనుమతులు ఇచ్చారు. భూములు, పర్యావరణ అనుమతులు, ఇతర క్లియరెన్స్‌లను కూడా వేగంగా పూర్తి చేశారు. మొత్తం 9 వేల ఎకరాల పట్టా భూములు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోందని ఇందుకోసం 2 వేల 500 కోట్ల రూపాయల రుణం తీసుకుంటోంది. విశాఖ భాగస్వామ్య సదస్సుకు ముందే పెట్టుబడి, ప్రాజెక్టులను గరిష్ఠ స్థాయిలో గ్రౌండింగ్ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. 14,06,000 కోట్ల రూపాయల పెట్టుబడులు క్షేత్రస్థాయిలోకి వస్తే భారీగా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. అందుకే అనుమతుల వేగంతో పాటు భూసేకరణ, నిర్మాణ పనుల పురోగతిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. క్షేత్రస్థాయిలోకి వస్తే భారీగా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. అందుకే అనుమతుల వేగంతో పాటు భూసేకరణ, నిర్మాణ పనుల పురోగతిపై ప్రభుత్వం

కమల్ అమృత్ వాణి-277



అల్పలాభే న హృష్యేత్ న చ నష్టే విషీదతి।
స్థిరచిత్తో హి యో నిత్యం స
జీవనమవాప్నుయాత్।।

తాత్పర్యం. జీవితంలో లాభనష్టాలు సహజంగా వస్తుంటాయి.చిన్న విజయం వచ్చినప్పుడు అతిగా పొంగిపోవడం,చిన్న నష్టం వచ్చినప్పుడు పూర్తిగా కుంగిపోవడం మంచిది కాదు.ఏ పరిస్థితిలోనైనా మనసును సమతుల్యంగా ఉంచాలి. విజయం వచ్చినప్పుడు వినయంగా ఉండాలి.నష్టం వచ్చినప్పుడు కారణాన్ని తెలుసుకుని ముందుకు సాగాలి.పరిస్థితులు మారుతుంటాయి,కానీ స్థిరమైన మనసు మన ప్రయాణాన్ని కొనసాగిస్తుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

పరమేశ్వరుని విశేష పూజలు మంగళహారతులు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 5

పులివెందుల పట్టణ లోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం మహా మంగళ హారతులు తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి తో టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి భేటీ

-ప్రొద్దుటూరు తరలి వెళ్లిన వేముల మండల టిడిపి శ్రేణులు
-ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్‌కు శ్రీకారం!
వేముల కదిలించే వార్త అక్టోబర్ 5

ప్రొద్దుటూరులో రూ.30 వేల కోట్ల జల్ జీవన్ మిషన్ నిధులతో చేపట్టనున్న తాగునీటి ప్రాజెక్టులకు సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టనున్నారు ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో, వేముల మండల పరిధిలోని టిడిపి శ్రేణులు కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి సభా ప్రాంగణానికి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగాహెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ వేముల మండల పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలకు మరియు వలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దృష్టికి తీసుకెళ్లి వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రానున్న స్థానిక



సంస్థల జడ్పిటిసి ఎంపిటిసి పంచాయతీ ఎన్నికలలో వేముల మండల పరిధిలో టిడిపి విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచనలు పార్థసారథి రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.





కూటమి ప్రజా సంక్షేమం, అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత

-ప్రొద్దుటూరు సభకు బయలుదేరిన కూటమి శ్రేణులు
-బస్సులను ప్రారంభించిన మారెడ్డి లతారెడ్డి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 5

ప్రొద్దుటూరులో జలజీవన్ మిషన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పులివెందుల నియోజకవర్గం నుంచి కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్న ఈ సభకు పులివెందుల నుండి కార్యకర్తలు,ప్రజలను తీసుకెళ్లేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పులివెందుల మండలం, మున్సిపాలిటీ పరిధికి సంబంధించిన బస్సులను పులివెందుల మాజీ జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి,టీడీపీ నేత నల్లగారి భాస్కర్ రెడ్డి కూటమి నాయకులతో కలిసి జెండా ఊపి



ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,ప్రతి ఇంటికీ తాగునీరు అందించే లక్ష్యంతో ప్రొద్దుటూరులో జలజీవన్



మిషన్‌ను ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ప్రారంభిస్తుండటం శు భపరిణామమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ,జనసేన,బీజేపీనాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం



వేంపల్లె అక్టోబర్ 5 (కదిలించే వార్త):

వేంపల్లె పాత గండి రోడ్డులోని నాగమ్మనగర్‌లో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. చింతలమడుగుపల్లెకు చెందిన కీర్తిశేషులు శింగారెడ్డి వీరమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుమారులు ఓబుల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి దంపతులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానంతో పాటు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల ద్వారా కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం వీరమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే నవంబర్ 14న తమ తండ్రి వర్ధంతి సందర్భంగా కూడా అనాథ వృద్ధులకు అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు.అనాథ వృద్ధులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తోందని, ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులకు అండగా నిలవడంతో పాటు ఆశ్రమ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో ఓబులమ్మ, రెడ్డమ్మ, నాగేశ్వరి, సౌజన్య, మౌక్తికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కసనూరు మెడికల్ క్యాంప్‌ను సందర్శించిన బీటెక్ రవి

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 5

సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ ఉ మెడికల్ క్యాంప్‌ను పులివెందుల టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సందర్శించారు. ఈ సందర్భంగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బందితో మాట్లాడి క్యాంప్‌లో అందిస్తున్న వైద్య సేవలు, నిర్వహిస్తున్న పరీక్షలు, ప్రజలకు అందుతున్న సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంప్‌కు వచ్చిన ప్రజలను కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ సహకారంతో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని బీటెక్ రవి తెలిపారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు ఈ స్క్రీనింగ్ క్యాంపులు ఎంతో ఉపయోగఁ ాదతాయని




అన్నారు.సింహాద్రిపురంలో అక్టోబర్ 6, 7 తేదీల్లో ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ ఉ మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు



పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని బీటెక్ రవి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జోన్ స్థాయి పోటీలకు రామిరెడ్డిపల్లి విద్యార్థుల ఎంపిక



వేంపల్లె అక్టోబర్ 5 (కదిలించే వార్త):

ఎస్‌జీఎఫ్ అండర్-14, అండర్-17 మండల స్థాయి క్రీడా పోటీల్లో వేంపల్లె మండలం రామిరెడ్డిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వలు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి ఏకంగా 33 మంది విద్యార్థులు పులివెందుల జోన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి జోన్ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. సంజీవరెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.ఫిజికల్ డైరెక్టర్ ఎన్. రసూల్, ఉపాధ్యాయులు విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. జోన్ స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఒకేసారి 33 మంది విద్యార్థులు జోన్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని, క్రీడలతో పాటు విద్యలోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

పురప్రజల సేవలకు ముందుంటా

-యర్రగుడిపల్లి ప్రజలకు యూజీడీ సమస్య నుంచి ఉపశమనం
-వైఎన్ మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో సమస్య పరిష్కారానికి కృషి
-నాలుగు గంటల పాటు ఎండలో నిల్చొని స్వయంగా పర్యవేక్షించిన మునిసిపల్ ఇంచార్జి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 5

పులివెందుల పుర ప్రజలకు సేవలు అందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని యర్రగుడిపల్లి ప్రాంతంలో గత 8 నెలలుగా ప్రజలను, మున్సిపల్ సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తున్న యూజీడీ సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. స్థానికుల సమస్యను గుర్తించిన మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, తన సొంత నిధులతో ప్రత్యేక మోటార్‌ను సమకూర్చి యూజీడీలో నిలిచిపోయిన మురుగునీటిని బయటకు పంపింగ్ చేయించారు. సుమారు 4 గంటల పాటు స్వయంగా అక్కడే ఉండి పనులను



పర్యవేక్షిస్తూ, సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. దీర్ఘకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న యర్రగుడిపల్లి ప్రజలకు యూజీడీ సమస్య నుంచి ఉపశమనం కల్పించేందుకు అవసరమైన తదుపరి చర్యలను కూడా చేపట్టనున్నట్లు వైఎస్ మనోహర్ రెడ్డి తెలిపారు. అలాగే స్థానిక భాకర పురం లో పెండింగ్



లో ఉన్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, సీనియర్ వైసీపీ నాయకులు కోడి రమణ, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, నాయకులు భాస్కర్, కృష్ణమూర్తి, సుమిత్రన్ తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాలు వేద్దాం భూసారాన్ని పెంచుదాం



లింగాల కదిలించే వార్త అక్టోబర్ 5

ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు లింగాల మండలం అక్కులాగారిపల్లి గ్రామం లోని చీని రైతు మాజీ ఎంపీటీసీ నర్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పొలం లో ప్రధాన పంట చీని మధ్యలో నవధాన్యాలు విత్తనాలు రెండు ఎకరాలు విత్తడం జరిగింది ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నవధాన్యాలు వేసుకోవడం వలన ఆర్గానిక్ కార్బనము వస్తుంది అదేవిధంగా నవధాన్యాల మొక్కల వేర్ల నుండి భూమికి కావలసిన పోషకాలు అందుతాయి నీటిని



భూమిలో పట్టి ఉంచే గుణాన్ని కలిగించుతాది అదే విధంగా ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు అందిస్తాయి పీఎండీయస్(నవధాన్యలు) సాగు చాలా మంచిది ప్రతి రైతు కూడా కాలి భూముల్లో వేసుకొని వాటిని చెట్లు మోదుల్లో అచ్చదన గా పశువు లకు మెత గా వాడు కోవచ్చు అన్నారు . ప్రకృతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ జయ నాయక్ మాట్లాడుతూ నవదన్యాలు కాలిగా ఉన్న పొలాల్లో వేసుకోవడం వలన ఆ మొక్కలు వేర్లు నుండి భూమి సారవంత మైన మట్టిని కొట్టుకొని పోకుండా కాపాడుతుంది భూమి గుల్లబారి నీటిని పట్టి ఉంచుకొనే గుణాన్ని కలుగు తుంది ప్రధాన పంటకు కావలసిన పోషకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , ఐసీర్పీ. రమణ ,యశోద, శోభ రాణి,రైతులు పాల్గొన్నారు

వెంకటాపురంలో ఫీవర్ సర్వే , లార్వా సర్వే

-ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే' పాటించాలి

-సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 5

పులివెందుల అర్బన్ పరిధిలోని వెంకటాపురంలో సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా గుర్తింపు సర్వే నిర్వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఎవరికైనా జ్వరం లక్షణాలు ఉన్నాయా అని ఆరా తీస్తూనే, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించి దోమల లార్వాను గుర్తించి నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లాడుతూ... ప్రజలకు పలు సూచనలు చేశారు:

-పరిసరాల శుభ్రత -- వ్యక్తిగత రక్షణ:

ఇంటి పరిసరాల్లో ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. దోమల నివారణకు రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలని, శరీర భాగాలను పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని సూచించారు. ఎవరికైనా తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని, ఆర్ఎంపీలను ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కోరారు.



-దోమకాటుతో పొంచి ఉన్న ముప్పు:

నిల్వ ఉన్న మంచి నీటిలో డెంగ్యూ, చికెన్‌గున్యా వ్యాప్తి చేసే ఎడిస్ దోమలు, మురుగు నీటిలో మలేరియా, బోదకాలు, మెదడువాపు వ్యాధులను కలిగించే దోమలు వృద్ధి చెందుతాయి. దోమకాటుకు గురైతే ప్రాణాంతకమైన డెంగ్యూ, మలేరియా బారిన పడే ప్రమాదం ఉంది.

-ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే':

దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలందరూ వారంలో ఒకరోజు, ముఖ్యంగా ప్రతి శుక్రవారం విధిగా 'డ్రై డే'గా పాటించాలని పిలుపునిచ్చారు.



-డ్రై డే ఎందుకు పాటించాలి?:

దోమలు గుడ్లు పెట్టి లార్వాగా, ఆపై దోమగా మారడానికి సుమారు 7 నుంచి 10 రోజుల సమయం పడుతుంది. అందుకే వారానికి ఒకసారి ఇళ్లలోని నీటి తొట్టెలు, డ్రమ్ములు, కూలర్లు, నీటిని నిల్వ చేసుకునే ఇతర పాత్రలను పూర్తిగా ఖాళీ చేసి, ఎండబెట్టి శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల దోమల ఉత్పత్తి చక్రం విచ్ఛిన్నమై దోమల వ్యాప్తి పూర్తిగా అదుపులోకి వస్తుంది. ?ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, శేషగిరి నాయక్, నాగమణి, ఆశా కార్యకర్త రాజమ్మ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచ జంతు దినోత్సవ వారోత్సవాలలి....

-జంతువులను రక్షిద్దాం -- ప్రకృతిని పరిరక్షిద్దాం -- భవిష్యత్తును కాపాడుదాం.

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 5

పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో జంతు శాస్త్రం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ జంతు దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి. శ్రీనివాసులు అధ్యక్షత వహించిప్రపంచ జంతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జంతువులు మన పర్యావరణ వ్యవస్థలో ఎంతో ముఖ్యమైన భాగం. అవి ప్రకృతి సమతుల్యతను కాపాడటంతో పాటు మన జీవనానికి ఎన్నో విధాలుగా సహాయపడుతున్నాయి అని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్, జంతు శాస్త్రం హెచ్ ఓ డి డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ ప్రతి జంతువుకూ జీవించే హక్కు ఉంది. వాటిపై ప్రేమ, కరుణ, బాధ్యత చూపించడం మన మానవత్వానికి ప్రతీక.జంతువులను ప్రేమిద్దాం -- వాటి హక్కులను గౌరవిద్దాం -- ప్రకృతిని కాపాడుదాం.ఈ ప్రపంచ జంతు దినోత్సవం సందర్భంగా జంతువుల సంరక్షణ, సంక్షేమం మరియు జీవ వైవిధ్య పరిరక్షణకు మన వంతు కృషి చేద్దాం. జంతువులను రక్షిద్దాం -- ప్రకృతిని పరిరక్షిద్దాం -- భవిష్యత్తును కాపాడుదాం. వినోదమ్మ మాట్లాడుతూ జంతువులు



మన ప్రకృతికి అమూల్యమైన సంపద. వాటిని ప్రేమించడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత.జంతువుల పట్ల దయ చూపండి -- ప్రకృతి పట్ల బాధ్యత వహించండి.ప్రవళిక మాట్లాడుతూ జంతువులు కూడా మనలాగే ఈ భూమిపై జీవించే హక్కు కలిగిన జీవులు. వాటిని హింసించకుండా, వాటి నివాసాలను కాపాడుతూ, జీవ వైవిధ్యాన్ని పరిరక్షిద్దాం అని తెలిపారు. విద్యార్థినిలు మాట్లాడుతూ ప్రతి జీవి విలువైనదే -- ప్రతి జీవిని కాపాడుదాం.అడవుల నరికివేత, కాలుష్యం, అక్రమ వేట, నివాస ప్రాంతాల నష్టం వంటి కారణాల వల్ల అనేక జంతువులు ప్రమాదంలో ఉన్నాయి. జంతువులను కాపాడటం అంటే మన పర్యావరణాన్ని, మన భవిష్యత్తును కాపాడటమే. మాట్లాడలేని జీవుల



బాధను అర్థం చేసుకోవడం నిజమైన మానవత్వం.వాటికి మన మాటలు అవసరం లేదు... మన దయ, సంరక్షణ అవసరం.జంతువులను కాపాడుదాం జీవ వైవిధ్యాన్ని పెంపొందిద్దాం. అడవులను రక్షిద్దాం వన్యప్రాణులను కాపాడుదాం.వన్యప్రాణుల సంరక్షణే ప్రకృతి సంరక్షణ.జంతువులపై ప్రేమ చూపడం మానవత్వానికి గుర్తు.ప్రతి జీవికి ఈ భూమిపై స్థానం ఉంది. జంతువులను రక్షించు -- భవిష్యత్తును రక్షించు అని తెలియజేశారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు..

జల్‌జీవన్ మిషన్‌తో ప్రతి ఇంటికీ తాగునీరు భరోసా

-రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

-టీడీపీ నేతలు మహమ్మద్ షఫీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే)

వేంపల్లె అక్టోబరు 5 (కదిలించే వార్త):

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని టీడీపీ నేతలు మహమ్మద్ షఫీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే) అన్నారు. సోమవారం ప్రొద్దుటూరులో నిర్వహించిన జల్‌జీవన్ మిషన్--2.0 వాటర్ గ్రిడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా రూ.30 వేల కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన జల్‌జీవన్ మిషన్--2.0 'అమరజీవి జలధార' ప్రాజెక్టు రాష్ట్రంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కీలక అడుగని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని



తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమన్నారు.జల్‌జీవన్ మిషన్--2.0తో రానున్న రోజుల్లో గ్రామీణ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో పాటు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజల సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువత నాయకులు గంగాధర్ రెడ్డి, అలాఫ్,శివ,సెట్, బాషా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రత్యేక మెడికల్ క్యాంప్

-క్యాన్సర్ స్క్రీనింగ్ ఉ మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన మారెడ్డి భరత్ రెడ్డి

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 5

సింహాద్రిపురం మండల పరిధిలోని కసనూరు గ్రామంలో ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ ఉ మెడికల్ క్యాంప్‌ను పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా నందమూరి తారక రామారావు, బసవతారకం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బందితో కలిసి మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మారెడ్డి భరత్ రెడ్డి కోరారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడంతో పాటు అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని



సూచించారు. సింహాద్రిపురంలో అక్టోబర్ 6, 7 తేదీల్లో ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ ఉ మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నారు. సింహాద్రిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9:30



గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు క్యాంప్ కొనసాగుతుంది. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో ప్రభుత్వ ఐటీఐ, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి





-విద్య కోసం విద్యార్థులు వలస వెళ్లే పరిస్థితిని మార్చాలి

కదిలించే వార్త ధర్మవరం అక్టోబర్ 5:

ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాలతో పాటు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎన్‌బీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ ఆర్డీవో కతిజన్ కుప్రా కు వినతిపత్రం అందజేశారు. ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో ఇన్‌చార్జ్ ఆర్డీవో కతిజన్ కుప్రా కు వినతిపత్రం అందజేసిన అనంతరం ఏఐఎన్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య విద్యార్థులతో కలిసి ప్రభుత్వాన్ని పలు డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి జిల్లాలో కియా వంటి పరిశ్రమలు, వుట్టపర్తి ప్రాంతంలో ఏర్పాటవుతున్న యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ వంటి పారిశ్రామిక అవకాశాలు పెరుగుతున్నప్పటికీ, స్థానిక విద్యార్థులకు అవసరమైన సాంకేతిక విద్య అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. ధర్మవరంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల లేకపోవడంతో వందలాది మంది విద్యార్థులు సాంకేతిక విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీనివల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. ధర్మవరంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేసి, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక కోర్సులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మహిళా విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని నివారించేందుకు ధర్మవరంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, గణేష్, రాజు, విజయ్, నరసింహ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు తరలిన సింహాద్రిపురం రైతాంగం



సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 5

ప్రొద్దుటూరులో సోమవారం నిర్వహించినటువంటి ముఖ్యమంత్రి పర్యటనకు సింహాద్రిపురం రైతాంగం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ప్రొద్దుటూరులో జల జీవన్ మిషన్ ప్రారంభం సందర్భంగా సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీ ఎన్ మాధవ మరియు ఇతర నేతలు పాల్గొన్నటువంటి సభకు బీటెక్ రవి ఆధ్వర్యంలో సింహాద్రిపురం మండలము గ్రామాల నుండి రైతు కూలీలు మహిళలు కూటమి నాయకులు మైనార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రఫీ, రహంతుల్లా, సీనియర్ నాయకుడు బాదుల్లా, పుప్పాల శ్రీధర్ రెడ్డి, పీజీ గోపాల్ రెడ్డి, జిల్లా బిజెపి కిషన్ ఉపాధ్యక్షులు కే లక్ష్మీనారాయణ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీ పరీక్షలో ఫుడ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

-దేశ వ్యాప్తంగా 3వ ర్యాంకు సాధించిన సుప్రియ



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 5

ఈ ఏడాది 2026 తమ కళాశాల విద్యార్థులు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్) నిర్వహించిన పీజీ (ఏఐఈఈఏ) పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించారని పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఐకార్ ప్రకటించిన ఫలితాల్లో కళాశాలకు చెందిన "సుప్రియ అనే విద్యార్థినికి దేశ వ్యాప్తంగా 3వ ర్యాంకు" వచ్చిందని, ఈ ఫలితం కళాశాలకు, విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలిపారు. ఓబీసీ కేటగిరీలో షణ్ముఖ అనే విద్యార్థినికి 26వ ర్యాంకు, రవితేజ అనే విద్యార్థికి 60వ ర్యాంకు, భాస్కర్ అనే విద్యార్థికి 79వ ర్యాంకు, మనస్విని అనే విద్యార్థినికి 96వ ర్యాంకు, భవాని అనే విద్యార్థినికి 101వ ర్యాంకు, అలాగే ఎస్సీ కేటగిరీలో జ్యోతిర్మయి అనే విద్యార్థినికి 10వ ర్యాంకు, మాధవి లత అనే విద్యార్థినికి 17వ ర్యాంకు, డ్యాని బాబు అనే విద్యార్థికి 20వ ర్యాంకు, రాజ్ కుమార్ అనే విద్యార్థికి 27వ ర్యాంకు, సుస్మిత అనే విద్యార్థినికి 29వ ర్యాంకు, నవ్య అనే విద్యార్థినికి 76వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ క్యాటగిరీలో జ్యోతిష్ అనే విద్యార్థి 23వ ర్యాంకు సాధించారని తెలిపారు. జనరల్ కేటగిరీలో సుప్రియ అనే విద్యార్థినికి 3వ ర్యాంకు, ప్రీతి రెడ్డి అనే విద్యార్థినికి 93వ ర్యాంకు, పురుషోత్తం అనే విద్యార్థికి 108వ ర్యాంకు, మహాలక్ష్మి అనే విద్యార్థినికి 129వ ర్యాంకు, కావ్య ప్రియ అనే విద్యార్థినికి 146వ ర్యాంకు, నుస్రత్ సుల్తానా అనే విద్యార్థినికి 223వ ర్యాంకు, హర్షవర్ధన్ రెడ్డి అనే విద్యార్థికి 361వ ర్యాంకు సాధించారని, తద్వారా పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు మరియు ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన 19 మంది విద్యార్థులను, ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణమైన కళాశాల అధ్యాపకులను అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ ప్రత్యేకంగా అభినందించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరంలో కూడా గేట్ వంటి పోటీ పరీక్షలలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణం అంకితభావం గల అధ్యాపకులు తరగతుల బోధన, అత్యాధునిక ప్రయోగశాలలు కళాశాలలో ఉండడం వలన సాధ్యమైందని తెలిపారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

-మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



వేంపల్లె అక్టోబర్ 5 (కదిలించే వార్త):

రాష్ట్రవ్యాప్తంగా రూ.30,156 కోట్ల విలువైన జల్ జీవన్ మిషన్--అమరజీవి జలధార ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు కడప జిల్లా ప్రొద్దుటూరుకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్‌కు పులివెందుల నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్ ఘన స్వాగతం పలికారు.ప్రొద్దుటూరులో పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దాసరి రవిశంకర్.. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న జల్ జీవన్ మిషన్--అమరజీవి జలధార ప్రాజెక్టులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి ఈ ప్రాజెక్టులు కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు జనసేన పార్టీ శ్రేణులు పూర్తి సహకారం అందిస్తాయని దాసరి రవిశంకర్ తెలిపారు.

2008 బ్యాచ్ అధ్యాపకులకు ఘన సన్మానం

-ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆర్‌కే వ్యాలీ వ్యాలీలో ప్రత్యేక కార్యక్రమం



వేంపల్లె అక్టోబరు 5 (కదిలించే వార్త):

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, సంస్థ అభివృద్ధిలో వారి సేవలు మరువలేనివని ఆర్‌కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాశ్ అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2008లో నియమితులై 18 ఏళ్లుగా సంస్థలో నిరంతరంగా సేవలందిస్తున్న బోధనా సిబ్బందిని సోమవారం ఘనంగా సన్మానించారు. ఆర్‌కే వ్యాలీ కంప్యూటర్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ ప్రారంభ దశ నుంచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తున్న 32 మంది అధ్యాపకులను ఈ సందర్భంగా సత్కరించారు. గణితం, ఇంగ్లిష్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన అధ్యాపకులు సన్మానం అందుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాశ్ మాట్లాడుతూ.. 2008 నుంచి సంస్థతో కొనసాగుతున్న అధ్యాపకుల సుదీర్ఘ సేవలు ఆర్‌కే వ్యాలీ ప్రగతిలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారి అనుభవం, నిబద్ధత, అంకితభావం సంస్థకు అమూల్యమైన ఆస్తులని కొనియాడారు.ఆర్‌కే వ్యాలీని బిట్స్ పిల్లని వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల స్థాయికి తీసుకెళ్లే సామర్థ్యం ఉందని డైరెక్టర్ అన్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రతి అధ్యాపకుడు మరింత బాధ్యతతో పనిచేయాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు పరిశోధన, నూతన ఆవిష్కరణలు, సంస్థాగత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. సిహెచ్ . రత్న కుమారి, డీన్ అకడమిక్స్ డా. ఎన్. మహబూబ్ జిలానీ, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ (గర్ల్స్) బి. దీపిక బాల, క్యాంపస్ మెయింటెనెన్స్ ఆఫీసర్ వి. బాల ఓబయ్య, ఈబీస్ కోఆర్డినేటర్ బిన్నీ తదితరులు పాల్గొని 2008 బ్యాచ్ అధ్యాపకులను అభినందించారు.18 ఏళ్ల సుదీర్ఘ సేవలకు గుర్తింపుగా జరిగిన ఈ సన్మానం అధ్యాపకుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ సేవలను గుర్తించి గౌరవించడం పట్ల 2008 బ్యాచ్ అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విద్యార్థుల అభ్యున్నతికి, ఆర్‌కే వ్యాలీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల చేయూత

-విద్యార్థులకు ఉచితంగా పరీక్షా సామగ్రి పంపిణీ

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 5



విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు రాణమ్మ, మునిరెడ్డి మనవడి పుట్టినరోజు సందర్భంగా వారి కుమారుడు చంద్రకాంత్‌రెడ్డి, కోడలు మౌసమి ఆర్థిక సహకారంతో రూ. 10 వేల విలువైన పరీక్షా సామగ్రిని సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. రాయచోటి డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్‌తో పాటు స్వీట్లు అందజేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొత్తపేటలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 121 మంది విద్యార్థులకు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ముసల్‌రెడ్డి గారిపల్లి లో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 26 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ దాతలు అందించిన పరీక్షా సామగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కోసం సేవా కార్యక్రమం నిర్వహించిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల డిమాండ్లు

పరిష్కరించాలని క్యాండిల్ మార్చ్ నిరసన



రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 5

గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు సివి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామాపురం మండల పరిధిలోని హసనావురంలో ఉన్న శ్రీ ప్రభాకర్ ఇండెన్ గ్యాస్ కార్యాలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో క్యాండిల్ మార్చ్ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తన డిస్ట్రిబ్యూటర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను,డిమాండ్లను పరిష్కరించాలని క్రొవ్వుతులను వెలిగించి నిరసన తెలియజేశారు. నేషనల్ ప్రసిడెంట్ బిఎస్ శర్మ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. డీలర్లకు రూ 100 కమిషన్ పెంచాలని, ఎన్ఎఫ్ఆర్ టార్గెట్ తగ్గించాలని, డికెవి డిస్ట్రిబ్యూటర్లను మండల డిస్ట్రిబ్యూటర్లుగా మార్చాలని ఓఎంసి అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. ఎల్ డి ఏ ఐ ఆధ్వర్యంలో ఈ నెల 26 వ తేదీన జరిగే దిల్లీలోని జంతర్ మంతర్ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా డిస్ట్రిబ్యూటర్స్ అందరూ హాజరై విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏవి రమణా రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, భాను, కిషోర్, ఉదయ్ కుమార్ రెడ్డి, శివసాయి, వనజ, చంద్రకళల పాల్గొన్నారు.

వి ఆర్ స్కూల్ మరియు బిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ను అవగాహన

-రాయచోటి ఫైర్ ఆఫీసర్ వెంకటరమణారెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 5



వి ఆర్ స్కూల్ మరియు బిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ను అవగాహన కార్యక్రమాన్ని రాయచోటి ఫైర్ ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం పై మాట్లాడుతూ వివిధ రకాలు విపత్తులు అగ్ని ప్రమాదాలు ఫ్లడ్స్ మరియు రోడ్ యాక్సిడెంట్లు జరిగినప్పుడు ఏ రకంగా స్పందించాలి తీసుకోవాల్సిన చర్యలు ప్రాక్టికల్ డెమో ద్వారా చేసి చూపించామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు వి ఆర్ స్కూల్ విద్యార్థులు రాయచోటి ఫైర్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డెర ఓబన్న వర్ధంతికి పోలీసు అనుమతి

-రాజకీయాలకు అతీతంగా కుల బంధువులంతా ఐక్యంగా పాల్గొనాలి



వేంపల్లె, అక్టోబరు 5 (కదిలించే వార్త):

వడ్డెర జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వీర వడ్డెర ఓబన్న వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమానికి పోలీసు అనుమతి కోరుతూ వడ్డెర కుల బంధువుల నాయకులు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.వడ్డెర ఓబన్నకు నివాళులర్పించేందుకు అక్టోబరు 6న ఉదయం 7:30 గంటలకు వేంపల్లె నాలుగు రోడ్ల సర్కిల్‌లో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని కుల బంధువుల సహాయ సహకారాలతో విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమయాభావం కారణంగా ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించలేకపోయామని, ఈ ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమం ఏ ఒక్క వ్యక్తికి, వర్గానికి సంబంధించినది కాదని, వడ్డెర కుల బంధువులందరిదని తెలిపారు. రాజకీయాలు, పార్టీ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా పాల్గొని వడ్డెర ఓబన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా

శ్రీవారిని దర్శించుకున్న సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్. సురేష్ కుమార్

తిరుమల కదిలించే వార్త 5 అక్టోబర్

తిరుమలలో సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుపతి జిల్లాకు చెందిన గ్రామీణ విలేఖరుల కోసం రెండు రోజుల పాటు నిర్వహించిన పునశ్చరణ తరగతులు ముగిసిన అనంతరం ఆయన తిరుమలకు విచ్చేసి శ్రీవారి దర్శనం చేసుకున్నారు.

కూటమి ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ వేగంతో అభివృద్ధి కార్యక్రమాలు

-హామీల అమలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

-ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్ శ్రీకారం

-రూ.30 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి మౌలిక వసతుల బలోపేతం

-రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

-రాయలసీమ ప్రాంత అభివృద్ధికి సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం

-పేదలకు సొంతింటి కలను సాకారం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-జలధార ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

ప్రొద్దుటూరు కదిలించే వార్త అక్టోబర్ 5



రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించి జల్ జీవన్ మిషన్ 2.0 పనులకు శ్రీకారం చుట్టారు.

పొద్దుటూరు మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన జల్ జీవన్ మిషన్ 2.0 -- 'అమరజీవి జలధార' పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమశీ లో ఎమ్మెల్సీ శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.30 వేల కోట్ల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి ప్రాజెక్టులకు ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీటిని పైపులైన్ ద్వారా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలోని సుమారు 90 లక్షల కుటుంబాలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు.

-బుల్లెట్ ట్రైన్ వేగంతో అభివృద్ధి

కూటమి ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ వేగంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని చంద్రబాబు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు సీఎం తెలిపారు. ప్రాంతీయంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

-హార్టికల్చర్ హబ్‌గా మదనపల్లె

మదనపల్లెలో సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. ఉద్యాన పంటలకు మార్కెట్, ప్రాసెసింగ్, నిల్వ, ఎగుమతుల అవకాశాలను పెంచడం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

-2028 నాటికి పేదలందరికీ ఇళ్లు

పేదలకు సొంతింటి కలను సాకారం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం తెలిపారు. ఇటీవల మూడు లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, మరో ఆరు లక్షల ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. 2028 నాటికి రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

-అమరావతికి పాన్ ఐఐటీ వరల్డ్ కౌన్సిల్

రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధిపై కూడా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. పాన్ ఐఐటీ వరల్డ్ కౌన్సిల్ అమరావతికి రానుందని తెలిపారు. అమరావతిని జ్ఞాన, సాంకేతిక, ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

-సాంకేతికతతో ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు.



స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు.. అనేక ప్రభుత్వ సేవలను ప్రజలు ఇంటి నుంచే పొందే విధంగా వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

-కేంద్రం 40 శాతం నిధులు

ప్రతి ఇంటికీ తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించారని సీఎం గుర్తుచేశారు. ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం 40 శాతం నిధులను అందిస్తోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో భారీ తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సౌకర్యం కల్పిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు వేదికగా ప్రారంభమైన జల్ జీవన్ మిషన్ పనులతో కడప జిల్లాలో తాగునీటి సమస్యకు మరింత శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ పథకం పూర్తయితే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

పంచాయితీ స్థానాలలో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

-గ్రామ మరియు అనుబంధ విభాగ కమిటీలకు సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ

-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబశివారెడ్డి

వేముల కదిలించే వార్త అక్టోబర్ 5



ప్రతి కార్యకర్త రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం కష్టపడి పనిచేసి వేముల సర్పంచ్,ఎంపిటిసి ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ, ఎంపీటీసీలు , జడ్పిటిసి గెలిచి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి వైయస్ అవినాష్ రెడ్డి కి బహుమతి గా ఇద్దామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేముల మండల కన్వీనర్ నాగళ్ళ సాంబశివారెడ్డి వైసీపీ శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం వేముల గ్రామ పంచాయతీ పరిధిలోనీ గ్రామ మరియు అనుబంధ విభాగ కమిటీలకు సంబంధించిన సభ్యులకు వారి గుర్తింపు కార్డులను మాజీ జెడ్పీటీసీ భయపరెడ్డి, పొల్యూషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి యాదవ్, సీనియర్ నాయకుడు నారాయణ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేముల మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



శోభనాల లక్ష్మీదేవి గారి భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 5

రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు, లక్ష్మీపురంలో నివాసముంటున్న మున్సిపాలిటీలో పనిచేస్తున్న బ్రాహ్మయ్య గారి తల్లి శోభనాల లక్ష్మీదేవి గారు మృతి చెందిన విషయం తెలుసుకున్న రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు వారి స్వగృహానికి వెళ్లి శోభనాల లక్ష్మీదేవి గారి భౌతిక కాయానికి నివాళులర్పించారు. సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ అపారమైన దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, శోభనాల లక్ష్మీదేవి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. "మనిషి భౌతికంగా దూరమైనా... వారి జ్ఞాపకాలు మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటాయి." శోభనాల లక్ష్మీదేవి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి, మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.



జల్ జీవన్ మిషన్ పనుల్లో 90% పూర్తి చేసింది వైఎస్ జగనే

-పులివెందుల అభివృద్ధిపై చర్చకు సిద్ధం

-మంత్రి సవితకు వైఎస్సార్‌సీపీ సవాల్

-గ్రామాల్లో బహిరంగ చర్చకు సిద్ధమా?

-రైతుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసింది

-మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి ధ్వజం

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 5

పులివెందుల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై టీడీపీ నేతలు, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత చేస్తున్న అసత్య ప్రచారాలను వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రొద్దుటూరు వేదికగా పులివెందులలో గత ప్రభుత్వాలు ఏమీ చేయలేదంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలు వచ్చి అవాస్తవాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి మండిపడ్డారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మంత్రికి సవాల్ విసిరారు.జల్ జీవన్ మిషన్ పనులకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే శంకుస్థాపన జరిగిందని సుమారు రూ.500 కోట్ల విలువైన పనుల్లో 90 శాతానికి పైగా పనులు గత ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని స్పష్టం చేశారు.మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయడానికి ప్రస్తుత ప్రభుత్వానికి రెండున్నరేళ్లు పట్టిందని, ఇప్పుడు దాన్ని తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు.దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంపీగా, ముఖ్యమంత్రిగా ఉన్న సమయం నుంచే చిత్రావతి డ్యామ్ ద్వారా నియోజకవర్గంలోని 120కి పైగా గ్రామాలకు తాగునీరు అందించారని గుర్తుచేశారు. చిత్రావతిలో 10 టీఎంసీల నీటిని నిల్వ చేయడంతో పాటు గండికోట,వామికొండ, పైడిపాలెం తదితర ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంత కరువును తరిమికొట్టిన ఘనత వైఎస్సార్ కుటుంబానికే దక్కుతుందన్నారు. ?గ్రామీణ ప్రాంతాల్లో సీసీ,బీటీ రోడ్ల నిర్మాణం,ముద్దనూరు నుంచి బెంగళూరు వరకు హైవే విస్తరణ,గ్రీన్‌ఫీల్డ్ హైవే అనుసంధానం వంటివి వైఎస్సార్‌సీపీ హయాంలోనే జరిగాయని చెప్పారు.పులివెందులలో రూ. 500 కోట్లతో మెడికల్ కాలేజ్,జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, ఇండస్ట్రియల్ పార్కులో వేలాది మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలు తీసుకువచ్చింది వైఎన్ జగన్ ప్రభుత్వమేనని వివరించారు. ?ప్రస్తుతం రాష్ట్రంలో, ముఖ్యంగా పులివెందుల ప్రాంతంలో రైతులు కరువుతో అల్లాడుతుంటే ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గతంలో వైఎన్ జగన్ ఉచిత పంటల బీమా అందించి రైతులను ఆదుకున్నారని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు విత్తనాలు,ఎరువులు,పంట నష్టపరిహారం అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.?పులివెందుల అభివృద్ధిపై చర్చకు ఏ గ్రామానికైనా రావాలని,పార్టీ శ్రేణులతో పాటు సామాన్య కార్యకర్త సైతం వాస్తవాలను ఆధారాలతో సహా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.



నగరపాలక సంస్థకు 44 వినతులు.రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 5 అక్టోబర్

తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 44 వినతులు వచ్చాయని రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్ తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 20 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 24 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. శెట్టిపల్లి వద్ద తెలుగు గంగ పైప్ లైన్ లీక్ అవుతున్నది మరమ్మత్తులు చేయాలని, అండర్ గ్రౌండ్ లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, వేశాలమ్మ గుడి వద్ద మ్యాన్ హోల్ లీకేజీ అరికట్టాలని, ప్రభుత్వ గృహం కోసం కట్టిన నగదు వాపస్ ఇవ్వాలని, దేవేంద్ర థియేటర్ సమీపంలోని స్మశానం వద్ద ఆక్సిడెంట్స్ జరక్కుండా సర్కిల్ ఏర్పాటు చేయాలని, అన్నమయ్య హోటల్ వద్ద వాహనాల పార్కింగ్ అరికట్టాలని, శ్రీనివాసం నుండి గరుడవారధి వరకు వుట్ పాత్ ఏర్పాటు చేయాలని, వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని, బ్యాంకు యూనియన్ కాలనీలో లో పార్కు సంరక్షణ, గేట్, ప్రహరీ గోడ మరమ్మత్తు చేయాలని, కస్తూరి బాయి సందులో త్రాగునీరు కలుషితం అవుతున్నది అరికట్టాలని కోరారు. ఈరోజు కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డి.ఈ.లు, రమణ, మహేష్, రాజు, ప్రసాద్, లలిత, మధు, శిల్ప, రెవిన్యూ అధికారి రవి, మేనేజర్ హానీమ్, సర్వేయర్ గురువా రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డెర ఓబన్న వర్ధంతికి పోలీసు అనుమతి.

-రాజకీయాలకు అతీతంగా కుల బంధువులంతా ఐక్యంగా పాల్గొనాలి

వేంపల్లె, అక్టోబరు 5 (కదిలించే వార్త):

వడ్డెర జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వీర వడ్డెర ఓబన్న వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమానికి పోలీసు అనుమతి కోరుతూ వడ్డెర కుల బంధువుల నాయకులు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.వడ్డెర ఓబన్నకు నివాళులర్పించేందుకు అక్టోబరు 6న ఉదయం 7:30 గంటలకు వేంపల్లె నాలుగు రోడ్ల సర్కిల్‌లో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని కుల బంధువుల సహాయ సహకారాలతో విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.సమయాభావం కారణంగా ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించలేకపోయామని, ఈ ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమం ఏ ఒక్క వ్యక్తికి, వర్గానికి సంబంధించినది కాదని, వడ్డెర కుల బంధువులందరిదని తెలిపారు. రాజకీయాలు, పార్టీ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా పాల్గొని వడ్డెర ఓబన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి పోలీసు అనుమతి కోసం డాక్టర్ యోగేశ్వర్ బాబు, బాలాజీ, బ్రహ్మయ్య, తేజేంద్ర సోదరుడు పవన్‌కుమార్, రంగరాజు తదితరులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినట్లు తెలిపారు. అనుమతి ప్రక్రియ అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తామని వారు పేర్కొన్నారు.మన మధ్య చిన్నచిన్న అపార్థాలు ఉన్నా వాటిని పక్కనపెట్టి పరస్పర గౌరవం, ఆత్మీయతతో ముందుకు సాగాలని కుల బంధువులు కోరారు. ఇకపై జరిగే ప్రతి కార్యక్రమంలో వీలైనంత వరకు అందరినీ ముందుగానే సంప్రదించి, ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించేలా సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.“మన ఐక్యతే మన బలం.. మన సమైక్యతే మన గౌరవం.. అందరి సహకారంతో వడ్డెర కుల



బంధువుల ఐక్యతను మరింత బలోపేతం చేద్దాం” అని వారు పేర్కొన్నారు.జై వడ్డెర ఓబన్న.. జోహార్ వడ్డెర ఓబన్న! అని కుల బంధువులు నినదించారు.

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష. ఈవో. అదనపు ఈవో

తిరుమల కదిలించే వార్త 5 అక్టోబర్

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు మరో వారం రోజుల గడువు మాత్రమే ఉన్న నేపథ్యంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వివిధ విభాగాల ఏర్పాట్లపై సోమవారం అన్నమయ్య భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, టీటీడీ జేఈవోలు డాక్టర్ శరత్, శ్రీ ప్రభల గోపీనాథ్, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరిగిన తొమ్మిది రోజుల సాలకట్ల బ్రహ్మోత్సవాలను భక్తులకు అనుకూలంగా, ప్రశాంత వాతావరణంలో శ్రీవారి దర్శనం కల్పించేలా పటిష్టమైన ఏర్పాట్లతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇందుకు అన్ని విభాగాలు, పోలీసు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం ప్రధాన కారణమని, ఇదే సమన్వయ స్ఫూర్తిని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లోనూ కొనసాగించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో వరుస సెలవులు, పెరటాసి మాసం నేపథ్యంలో గతంతో పోలిస్తే సుమారు 25 నుంచి 30 శాతం అధికంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు ఈవో తెలిపారు. ఈ మేరకు పెరిగే భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని విభాగాలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించి, ఏ అంశాలు సక్రమంగా అమలయ్యాయి, భక్తులకు ఏ ఏర్పాట్లు మరింత అనుకూలంగా నిలిచాయి, ఎక్కడైనా చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నాయా, వాటిని ఎలా సరిదిద్దుకోవాలనే అంశాలపై చర్చించినట్లు ఈవో తెలిపారు. గుర్తించిన లోటుపాట్లను నవరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ లాడ్జిస్టిక్స్, అన్నప్రసాదం, వైద్య ఆరోగ్యం, పారిశుధ్యం, రవాణా తదితర అన్ని విభాగాల్లో అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే చేపట్టినట్లు తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు ప్రశాంతంగా శ్రీవారి దర్శనం చేసుకుని, వాహన సేవలను వీక్షిస్తూ ఆధ్యాత్మిక అనుభూతిని పొందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఈవో సూచించారు. భక్తులందరూ తిరుమలకు విచ్చేసి ప్రశాంతంగా శ్రీవారి దర్శనం చేసుకుని, వాహన సేవల్లో



పాల్గొని మంచి ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలని టీటీడీ ఈవో కోరారు.ఈ సమావేశంలో అన్నప్రసాదం, పారిశుధ్యం, శ్రీవారి సేవకులు, వైద్య సేవలు, రవాణా, పుష్పాలంకరణలు, విద్యుత్ అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎస్వీబీసీ ప్రసారాలు, టీటీడీ విజిలెన్స్, పోలీసుల భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. టీటీడీలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, పోలీసు, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

రండి కదలి రండి కూటమి అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి

-నగిరిగుట్టలో 15 కుటుంబాలు వైసిపి నుండి తెదేపాలో చేరికలు

-ప్రతి కార్యకర్తకు పార్టీ అన్ని విధాలుగా సముచిత స్థానం కల్పిస్తాం

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 5

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హయాంలో జరుగుతున్న అభివృద్ధిలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు భాగస్వాములు కావాలని పులివెందుల తెదేపా ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. సోమవారం పులివెందుల పట్టణ పరిధిలోని నగిరిగుట్ట రాక్ చర్చ్ సమీపంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల మధు సూధన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి 15 కుటుంబాలు తెదేపాలో చేరగా బీటెక్ రవి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ అనాలోచిత నిర్ణయాలతో కోట్ల కొద్ది డబ్బులు ఖర్చు చేసినప్పటికీ పులివెందుల అభివృద్ధి అంతంత మాత్రమేనని, కూటమి చిన్న ఆలోచనలతో వరిష్కరించడం





జరిగిందని అదే విధంగా పులివెందులలో అనేక దశాబ్దాలుగా నివాసం ఉంటూ యాజమాన్య హక్కులు లేని ప్రజలకు రిజిస్ట్రేషన్ సౌకర్యాలతో యాజమాన్య హక్కులు సంక్రమించనున్నాయని రానున్న కాలంలో కూటమి ప్రభుత్వ నేతలను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకొని పులివెందుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, పార్టీ అభివృద్ధికి సహకరించే ప్రతి ఒక్కరికి పార్టీ అన్ని విధాలుగా అండదండలు అందించి సముచిత స్థానం కల్పిస్తామని కార్యకర్తలకు భరోసా కల్పిస్తామని, మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్య తలెత్తిన తన దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి సత్వరమే మార్గం చూపుతానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మెహబూబ్ భాష, నల్లగారి భాస్కర్ రెడ్డి, తూగుట్ల సిద్ధారెడ్డి రెడ్డి, నగరిగుట్ట టిడిపి శ్రేణులు మరియు ఇతర పార్టీలో సభ్యత్వం తీసుకున్నవారు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి జMRF

-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు రూ. 2,68,778 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

-వైద్యం కోసం అప్పులపాలైన పేదలకు కొండంత అండ

చిత్తూరు కదిలించే వార్త 5 అక్టోబర్

చిత్తూరులో వైద్యం కోసం అప్పులపాలై ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి జవీ=ళీ ఒక వరం లాంటిదని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిత్తూరులోని ఎంపీ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. తాను సిఫారసు చేయగా ప్రభుత్వం నుండి మంజూరైన మొత్తం రూ. 2,68,778 విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు మరియు వారి ఆప్తులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ. సమాజంలో ఎందరో పేదలు ఆర్థిక స్థోమత లేకపోయినా, ప్రాణాలను కాపాడుకునేందుకు అప్పులు చేసి మరీ ఖరీదైన వైద్యం చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి ఆర్థికంగా కొండంత అండగా నిలవడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరు విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఎంపీ కొనియాడారు. అర్హులైన పేదలకు త్వరితగతిన సహాయం అందేలా సీఎం చూపిస్తున్న చొరవ ఎంతో అభినందనీయమన్నారు. నిరుపేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గంలో వైద్య సహాయం అవసరమైన ప్రతి పేదవాడికి ఎంపీ కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో



లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

హోంగార్డు ఉద్యోగాల పేరుతో రూ.6.95 లక్షల వసూలు కేసు.. నిందితుడి అరెస్ట్.

-ఇద్దరు బాధితుల నుంచి మొత్తం రూ.6,95,000/- స్వీకరించినట్లు ఆరోపణలు.

-నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేసినట్లు ఫిర్యాదు.

తిరుపతి క్రైమ్ కదిలించే వార్త అక్టోబర్ 5

తిరుపతిలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై అలిపిరి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.నెల్లూరు జిల్లా చేజర్ల మండలం మడపల్లి గ్రామానికి చెందిన గుండుబోయన నరేష్ 31 తాను నెల్లూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డుగా పనిచేస్తున్నానని పరిచయం చేసుకుని, డి. లోకేష్ మరియు ఎన్. సత్తిలకు హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉద్యోగ ఖర్చుల పేరుతో లోకేష్ నుంచి రూ.4,95,000/-, సత్తి నుంచి రూ.2,00,000/- బ్యాంకు ఖాతాల ద్వారా స్వీకరించి, అనంతరం నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై లోకేష్ 02-10-2026న అలిపిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో నిందితుడు నరేష్ ప్రస్తుతం సుమారు ఒక సంవత్సరం కాలంగా నెల్లూరు హోంగార్డ్ యూనిట్‌లో విధులకు గైర్హాజరుగా ఆబ్సెంట్‌గా ఉన్నట్లు వెల్లడైంది. దర్యాప్తులో లభించిన సమాచారం ఆధారంగా 05-10-2026 ఉదయం ఎస్వీఆర్ఆర్‌జీజీ హాస్పిటల్ జంక్షన్ వద్ద నిందితుడు గుండుబోయన నరేష్‌ను అలిపిరి పోలీసులు అదుపులోకి తీసుకుని, చట్టప్రకారం అరెస్ట్ చేశారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసుల దర్యాప్తులో నిందితుడికి సంబంధించి గతంలోనూ ఉద్యోగాల పేరుతో డబ్బులు స్వీకరించినట్లు ఆరోపణలు ఉన్న కేసుల వివరాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి నుంచి రూ.7,00,000/- స్వీకరించినట్లు ఫిర్యాదు రావడంతో, అనంతరం ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించినట్లు పోలీసులు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్యోగాల పేరుతో రూ.17,50,000 స్వీకరించినట్లు నమోదైన కేసు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉన్నట్లు తెలిపారు. పజలకు పోలీసుల సూచన. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తులు లేదా మధ్యవర్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దని జిల్లా ఎస్పీ ఎల్.



సుబ్బరాయుడు సూచించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని అధికారిక నోటిఫికేషన్లు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారిక వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే నిర్ధారించుకోవాలని తెలిపారు. ఇలాంటి ఉద్యోగ మోసాలకు సంబంధించిన సమాచారం ఉంటే డయల్ 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

శ్రీసిటీ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

-మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం చెల్లించాలి

-యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

తిరుపతి కదిలించే వార్త 5 అక్టోబర్

తిరుపతిలో కలెక్టరేట్ కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ శ్రీసిటీలోని టాబ్లెట్స్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమలో జరిగిన బాయిలర్ పేలుడు ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాణికి బాధ్యులైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా సీఐటీయూ నాయకులు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి పి. బుజ్జి, హాకర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మురళి, తిరుచానూరు సీఐటీయూ నేత సుమన్ జాయింట్ కలెక్టర్‌ను కలిసి ప్రమాద వివరాలను తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నా కార్మికుల భద్రతపై యాజమాన్యాలు, సంబంధిత అధికారులు తగిన శ్రద్ధ చూపకపోవడం ఆందోళనకరమన్నారు. ప్రమాదానికి అసలు కారణాలను వెలికితీసేందుకు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల ప్రాణాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ప్రమాదాలు జరిగిన తర్వాత పరిహారం ప్రకటించడం కాకుండా ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. శ్రీసిటీతో పాటు జిల్లాలోని అన్ని

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, కార్మికులకు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు.

మద్యం దుకాణాల లైసెన్సుల కొరకు ఆహ్వానం

-ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 5



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026--27 సంవత్సరానికి సంబంధించి మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపునకు దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం ఐదు మద్యం దుకాణాలను కేటాయించినట్లు, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నాలుగు, లింగాల మండలంలో ఒకటి, గీత కార్మికులకు కేటాయించిన కోటాలో చక్రాయపేటలో ఒకటి కలదని, 50 వేల జనాభా ఉన్న ప్రాంతాల్లో కనీసం నాలుగు దరఖాస్తులు, 50 వేలకుపైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో కనీసం ఆరు దరఖాస్తులు ఉండేలా ప్రభుత్వం నిబంధనలు రూపొందిం చిందన్నారు.మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అక్టోబర్ 6వ తేదీ అర్ధరాత్రి వరకు గడువు విధించినట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు రూ.3 లక్షల దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒక అభ్యర్థి ఒకే దుకాణానికి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించవచ్చని, అలాగే వివిధ దుకాణాలకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వివరించారు.అక్టోబర్ 8వ తేదీన కడప కలెక్టరేట్ కార్యాలయంలో లక్కీడిప్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం పులివెందుల ఎక్సైజ్ సీఐ చిన్నారెడ్డిని 9866609927 నంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.

మన మిత్రా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు

-రాష్ట్ర ప్రజలకు పాలనా సేవలకు మరింత వేగవంతం

-ప్రభుత్వ సేవలలో నూతన మార్పు

-ఇకపై వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే ఆ 4 సేవలు!

- మీసేవ,స్వర్ణ గ్రామ/ స్వర్ణ వార్డు ల్లో నిలిపివేత

-ఉత్తర్వులు జారీ చేసిన ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్

అమరావతి/పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 05:



రాష్ట్ర ప్రజలకు పాలనా సేవలను మరింత వేగవంతంగా,సులభంగా చేరువ చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది.పౌర సేవలందించే విధానంలో నూతన మార్పులు చేపడుతూ నాలుగు ముఖ్యమైన సేవలను ఇకపై కేవలం మన మిత్రా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మాత్రమే అందించాలని నిర్ణయించింది. ?ఇటీవల నిర్వహించిన ఆర్టీజీఎస్ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు ఏపీ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.??ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ రీ-ఇష్యూ,?ఆదాయ ధ్రువీకరణ పత్రం రీ-ఇష్యూ,?పట్టాదారు పాస్ పుస్తకం రీ-ప్రింటింగ్,?నీటి వన్ను చెల్లింపు సేవలు వాట్సాప్ ద్వారా మాత్రమే లభిస్తాయని పేరుకొన్నారు. ఈ నిర్ణయంతో స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు ల్లో,మీసేవ కేంద్రాలలో పై నాలుగు సేవల నిర్వహణను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.పౌరులు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా తమ మొబైల్ ఫోన్ల ద్వారా మన మిత్రా వాట్సాప్ గవర్నెన్స్ వేదికగా ఈ సేవలను సులభంగా పొందవచ్చని ఉన్నతాధికారులు తెలిపారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక

-ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

-ఉదయం నుండి మధ్యానం వరకు 130 అర్జీలు స్వీకరణ

-మూడు గంటలు పాటు నిర్విరామంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 5



టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వారి నుంచి అర్జీలను స్వీకరించారు. సుమారు మూడు గంటల పాటు 150 అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు. సంబంధించి అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

రైతుల పొలాల వద్దకు పోయే దారి సమస్యను పరిష్కరించాలి

-సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాగులూరి విశ్వనాథ్

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 5



రైతుల పొలాల వద్దకు పోయే దారి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ డిమాండ్ చేశారు సోమవారం చిన్నమండెం మండలం సాకిబండ గ్రామం సాకిబండ చెరువు కింద సాగులో ఉన్న సర్వే నెంబర్. 255/4. వద్ద పొలాల వద్ద కు పోయే దారి సమస్యను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా. సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ. మాట్లాడుతూ బలిజ వల్లె రైతులకు. సంబంధించిన సుమారు 50 ఎకరాలు పొలాలలు వద్దకు పోవడానికి దారిని కచ్చితంగా వదలాలని అన్నారు రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించాలని రైతులు వాపోతున్నారన్నారు ఇప్పటికైనా అధికారులు రైతుల ఇబ్బందులను గుర్తించి దారి సమస్యను పరిష్కరించాలని అన్నారు పొలాల వద్దకు పోవడానికి దారి ఇంతవరకు లేని ఇబ్బందులు ఇప్పుడు కలిగిస్తున్నారు అన్నారు పొలాల దగ్గరికి పోవడానికి దారి లేకపోతే మా భూములు మేము అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారని అన్నారు ఇదే సమస్యపై ఆర్డిఓ గారికి వినతి పత్రం సమర్పించిన కూడా మా సమస్యను పరిష్కారం చేయలేదని రైతులు తెలిపారని ఆయన అన్నారు మా పొలాల వద్దకు పోవడానికి మా పూర్వీకుల నుండి దారి ఉండేదన్నారు అయితే ఈ మధ్యకాలంలో దారి లేకపోవడం వలన నాన్న ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు ఒకరు ఇద్దరు వలన సుమారు 20 కుటుంబాలు రైతులు ఇబ్బందులు పడతున్నారని తక్షణమే రెవిన్యూ అధికారులు స్పందించి రైతులకు దారి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు లేనివక్షంలో సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు బి రాజన్న డి నారాయణ బి రామ్మూర్తి బి యశోద బి రత్నమ్మ పి అలివేలమ్మ డి సుహాసిని పి చలపతి గిరిజా కె చలపతి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

విద్యుత్ లేక అంధకారంలింగాల మండల గ్రామాలు, ప్రజలు

-బాధ్యతారహితంగా మండల విద్యుత్ అధికారి!

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 5

సాయంత్రం 6.49 నిమిషాల నుంచి విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందుల గురవుతున్న వృద్ధులు, మహిళలు, చిన్నారులు, ప్రజలు మండల వరిధిలోని గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6.49 నిమిషాల నుంచి సుమారు రాత్రి 8.20 గంటల వరకు విద్యుత్ లేకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సోమవారం సాయంత్రం ఓ తేలికపాటి వర్షం కురిసింది. ఈ వర్షం కురిచే సమయంలో బలమైన గాలులు వేయలేదు అయినప్పటికీ దాదాపుగా రెండు గంటలు రాత్రివేళ కరెంటు లేకపోవడం అధికారుల తప్పిదమేనని మండల ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

-స్థానిక మండల విద్యుత్ శాఖ అధికారి తప్పిదమేనా?

కొద్దిపాటి వర్షానికి పరిధిలోని అన్ని సబ్ స్టేషన్లు బ్రేక్ డౌన్ అయ్యాయంటే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ పనితీరు ఎలా ఉందో తెలుస్తోందని మండల ప్రజలు అంటున్నారు. విద్యుత్ లైన్ లపై నిరంతర నిఘా లేకపోవడమే కారణమా! మండల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ శాఖ కు సంబంధించిన లైన్మెన్ లతోపాటు వలువురు సిబ్బంది విద్యుత్ అంతరాయం లేకుండావిధులు నిర్వహిస్తూ ఉంటారు. వీరందరూ మండల వరిధిలోని ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ పరిధిలో ఉంటారు. మండల వరిధిలో సుమారుగా 15 మందికి పైగా విద్యుత్ శాఖకు సంబంధించిన సిబ్బంది ఉన్నప్పటికీ సోమవారం సాయంత్రం 6.49 నిమిషాల నుంచి రాత్రి 8.30 నిమిషాలవుతున్నప్పటికీ గ్రామాల్లో సింగల్ ఫేస్ కరెంటు లేకపోవడం మండల పరిధిలోని ట్రాన్స్కో ఏఈ తప్పిదమేనని ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్నటువంటి విద్యుత్ లైన్ లను తమ సిబ్బందితో తనిఖీలు చేస్తూ విద్యుత్ అంతరాయం గ్రామాల్లో కలగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వీధుల్లో వెలగని వీధివిద్యుత్ దీపాలు

-పట్టించుకోని ప్రత్యేక అధికారులు

గండేపల్లి అక్టోబర్ 5 (కదిలించే వార్త):



కాకినాడ జిల్లా గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో వీధి విద్యుత్ దీపాలు వెలగక చీకట్లో ప్రజల తిరగడం వల్ల ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని ప్రజల భయభ్రాంతు లవుతున్నారు సింగరపాలెం రోడ్డు దుర్గమ్మ తల్లి గుడి వద్ద ఉన్న మెయిన్ వీధిలో వరిస్థితి ఇలా ఉంటే గ్రామంలో పలు వీధుల్లో పరిస్థితి మరీ విషమంగా ఉందని ప్రజల వాపోతున్నారు చీకట్లో ప్రజలు తిరగడంపై ఆందోళన చెందుతున్నారు.సాయంత్రం పూట పనికి వెళ్లి ఇంటికి చేరుకునే సామాన్యులు వీధిలో దీపాలు వెలగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వీధిలో చీకటిగా ఉండటంవల్ల ఏ క్షణాన ఏం జరుగుతుందని భయపడుతున్నామన్నారు కావున పంచాయతీ సిబ్బంది వీధి విద్యుత్ దీపాలు వెలగేల చర్యలు తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు

దోసకాయలపల్లి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

-అన్నసమారాధన కార్యక్రమానికి రూ. 45 వేలు విరాళం

రాజానగరం అక్టోబర్ 5 (కదిలించే వార్త):



తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలో నూతి గట్టు వద్ద గణపతి నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని,శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తొలిత ఆయనకు గ్రామస్తులు మహిళలు, యువత పుష్పాలు జల్లుతూ, ఘన స్వాగతం పలికి, పూలమాలతో ఘనంగా సత్కరించారు.కంబాల శ్రీనివాసరావు గారు భక్తులతో కలిసి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్నప్రసాదాలను వట్టించారు.అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు రూ. 40 వేలు, మండపానికి రూ. 5 వేలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు. మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు..

జగ్గంపేటలో 63 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన

-పల్లె పండుగ 3.0 లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా త్రాగునీటి సంబరాలు





జగ్గంపేట, అక్టోబర్ 05 (కదిలించే వార్త) :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా జగ్గంపేటలో మరో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.స్థానిక గుర్రంపాలెం రోడ్డులోని బాలాజీ నగర్ ఎదురుగా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శంకుస్థాపన మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూరాష్ట్ర కార్యక్రమం ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అందరికీ మంచినీరు అందించే బృహత్తర కార్యక్రమం ప్రారంభమైందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో ఈ శంకుస్థాపనలు జరుగుతున్నాయని అన్నారు.జగ్గంపేట పట్టణంలోని కొన్ని ప్రాంతాల దీర్ఘకాలిక తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా 63 లక్షల రూపాయల వ్యయంతో ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మిస్తున్నామని,ఈ ట్యాంక్ ద్వారా జగ్గంపేట ప్రాంతంలో నిరంతర మంచినీటి సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు.నిన్న సాయంత్రమే నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో, సమయం తక్కువ ఉన్నప్పటికీ ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వెంటనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.

-అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసహనం!

అయితే కార్యక్రమ నిర్వహణలో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ఆసుపత్రికి వెళ్లి అందుబాటులో లేకపోవడం, ఒక శాసనసభ్యుడు వచ్చే శంకుస్థాపన కార్యక్రమానికి కనీనం పూజలు నిర్వహించే పురోహితుడిని, శాస్త్రోక్తంగా పనులు చేసే మేస్త్రీని కూడా ఏర్పాటు చేయకపోవడంపై జెఈ ని హెచ్చరించారు.భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఒమ్మంగిలో ఘనంగా పోషణ మహోత్సవం, అంగన్వాడీ ఉత్సవం

-ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి ఆదేశాలతో సూపర్వైజర్ ఎన్ వరలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం

ప్రత్తిపాడు,అక్టోబర్ 5 (కదిలించే వార్త) :





రామిశెట్టి మునిసిబు, సత్యం శెట్టి సీతాబాబు, తేజోమూర్తుల ఉషారాణి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ఒమ్మంగి గ్రామంలో పోషణ మహోత్సవం, అంగన్వాడీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్వైజర్ ఎన్ వరలక్ష్మి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం, పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సంప్రదాయబద్ధంగా సీమంతాలు నిర్వహించి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న సేవలను వివరించారు. విధుల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొప్పన నాని, రామకుర్తి కామేష్, సుంకర భవాని,

ఎరికిరెడ్డి నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు నేతలు











-వేలంకలో స్వర్గీయ నాగమణి చిత్రపటానికి నివాళులు..

-జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలతో పాటు కుటుంబ సభ్యులకు సానుభూతి..

కిర్లంపూడి, అక్టోబర్ 5 (కదిలించే వార్త) :

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన స్వర్గీయ ఎరికిరెడ్డి నాగమణి (50) కుటుంబ సభ్యులను వివిధ పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక ప్రముఖులు వరామర్శించారు. వేలంకలోని స్వర్గీయ నాగమణి నివాసానికి చేరుకున్న వారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగమణి అల్లుడు జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలను కూడా పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, శంఖవరం మండల టీడీపీ అధ్యక్షులు ఈగల దేవుళు , పోతులూరు మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు, శంఖవరం టిడిపి నాయకులు బుర్రా వాసు, ఈగల త్రిమూర్తులు, యర్రవరం జనసేన నాయకులు గంగిరెడ్ల మణికంఠ, ఆకుల నాని, పెద్దనావల్లి టీడీపీ నాయకులు బుద్ధ ఈశ్వరరావు, మళ్ళ పర్వతయ్య, బుద్ధ నాగభూషణం తదితరులు నాగమణి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ, ధర్మవరం, లింగంపర్తి సొసైటీ చైర్మన్లు దానం శేషారావు, పెంటకోట మోహన్, జనసేన నాయకులు మాగాపు వీరబాబు, గంగిరెడ్ల మణికంఠ, పలివెల వెంకటేష్, లారా, పడాల నాగేశ్వరరావు తదితరులు నాగమణి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాధ్, బద్ది భావన్నారాయణ కూడా నాగమణి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. అలాగే కాకినాడ జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు రామకుర్తి మూర్తి, ఒమ్మంగి భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు, రామకుర్తి నాగ చిన్నికృష్ణ, సుంకర గంగబాబు, పెద్దనావల్లి టిడిపి నాయకులు సుంకర సత్యనారాయణ, గొల్లపల్లి కృష్ణ (చైర్మన్), ఒమ్మంగి టీడీపీ నాయకులు కొప్పన నాని, ముద్దా బుల్లబ్బాయి, మాదేపల్లి చంద్రబాబు తదితరులు నాగమణి కుటుంబాన్ని వరామర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.అలాగే నాయకులు దోమాల గంగాధర్, శెట్టి బుజ్జి, దేవర దావీదు, నీలగిరి అప్పోజీ, కిర్లంపూడి మండల బీజేపీ అధ్యక్షులు శరకణం రాజబాబు, ఏలూరు తాజా మాజీ ఎంపీటీసీ దాడిశెట్టి చక్రధర్, వైసీపీ కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కట్టమూరి కొండబాబు తదితరులు కూడా నాగమణి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.అదే విధంగా కుటుంబ సభ్యులు అరిపి పోలీస్, అరిపి వెంకటేష్, ఎరికిరెడ్డి నారాయణరావు, ఎరికిరెడ్డి బాబురావు, ఎరికిరెడ్డి శ్రీను ఎరికిరెడ్డి భూషణం, ఎరికిరెడ్డి బాబ్జి,ఎరికిరెడ్డి వీరబాబు, ఎరికిరెడ్డి రమేష్, ఎరికిరెడ్డి గణేష్, ఎరికిరెడ్డి శివ, ఎరికిరెడ్డి ప్రవీణ్, ఎరికిరెడ్డి శ్రీరామ్ తదితరులు నాగమణి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ప్రత్తిపాడు మండల జనసేన అధ్యక్షులు రామకుర్తి కామేష్, జనసేన నాయకులు తటవర్తి రవి తదితరులు నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నివాళులర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

స్వచ్ఛత, పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-కిర్లంపూడిలో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

కిర్లంపూడి,అక్టోబర్ 5 (కదిలించే వార్త) :





కాశీ విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి కోనేటి శ్రీనివాసరావు, మిరియాల వెంకటేష్, మండల ఓబీసీ అధ్యక్షుడు పెంటకోట సత్యనారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గండే సూర్యారావు, ఉపాధ్యక్షులు పెద్దగాడ లోవరాజు, కొప్పిశెట్టి జగదీష్, కర్రి పురుషోత్తం, అద్దగర్ల శ్రీనివాస్, కోలా కృష్ణ, శరకణం సన్యాసిరావు, కాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి కుండల సాయికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు సేవా సంకల్ప అభియాన్లో భాగంగా జగపతి నగరం వంచాయతీలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కిర్లంపూడి మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయికుమార్ యాదవ్ హాజరై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అలల్లు శివరామకృష్ణ, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు కంటా

పునర్విక నుంచి మోసెస్ రాయల్ వరకు బత్తుల శ్రీనువాసు సేవా ప్రస్థానం

-మూడు బుక్ ఆఫ్ రికార్డులు కైవసం

-అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట,అక్టోబర్ 05 (కదిలించే వార్త) :





నా ప్రయాణంలో ఒక గుర్తింపు మాత్రమే, అరుదైన వ్యాధులతో బాధపడుతున్న చిన్నారుల సమస్యలను సమాజం ముందుకు తీసుకురావడం, వారికి అవసరమైన సమయంలో సహాయం అందేలా చేయడమే నా ప్రధాన లక్ష్యం, పునర్విక నుంచి మోసెస్ రాయల్ వరకు ఈ సేవా ప్రయాణం ఆగదు అని తెలిపాడు.అరుదైన వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ప్రజలు, దాతలు, ప్రజాప్రతినిధులు అండగా నిలవాలని కోరాడు.

అరుదైన వ్యాధులతో బాధపడుతున్న చిన్నారుల కోసం సామర్లకోటకు చెందిన బత్తుల శ్రీనువాసు చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.ఒక చిన్నారి కోసం మొదలైన ప్రయాణం నేడు అనేక మంది చిన్నారులకు ఆశాకిరణంగా మారింది.వెన్ను కండరాల క్షీణతతో బాధపడుతున్న చిన్నారి పునర్విక కోసం బత్తుల శ్రీనువాసు తన సేవా ప్రయాణాన్ని ప్రారంభించాడు. పునర్విక చికిత్సకు భారీగా నిధులు అవసరమైన సమయంలో ఎంతోమంది దాతలు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పునర్విక చికిత్సకు అవసరమైన 6 కోట్ల రూపాయలను సమకూర్చేందుకు అండగా నిలిచి, శ్రీనువాసు చేస్తున్న కృషిని అభినందించాడు.పునర్విక కోసం మొదలైన ఈ సేవా యాత్రను అక్కడితో ఆపకుండా, వెన్ను కండరాల క్షీణత, డుషెన్ కండరాల బలహీనత వంటి అరుదైన వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలని శ్రీనువాసు నిర్ణయించుకున్నాడు. హై ఆల్టిట్యూడ్ సైకిల్ యాత్రలు, అవగాహన సదస్సులు, సామాజిక కార్యక్రమాల ద్వారా బాధిత చిన్నారుల కష్టాలను ప్రపంచానికి చాటుతున్నాడు.

-మూడు బుక్ ఆఫ్ రికార్డుల గుర్తింపు:

శ్రీనువాసు చేస్తున్న ఈ నిరంతర కృషికి గుర్తింపుగా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గుర్తింపు లభించింది. ఈ మూడు రికార్డులను తన వ్యక్తిగత విజయంగా కాకుండా, అరుదైన వ్యాధులపై సమాజంలో చైతన్యం తీసుకురావడానికి లభించిన గౌరవంగా శ్రీనువాసు భావిస్తున్నాడు.

-జగ్గంపేటలో రికార్డుల ప్రదర్శన:

ఈ రోజు రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బత్తుల శ్రీనువాసు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి తాను సాధించిన మెడల్స్ మరియు మూడు బుక్ ఆఫ్ రికార్డుల పత్రాలను చూపించాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శ్రీనువాసును ప్రత్యేకంగా అభినందించాడు. శ్రీనువాసు ప్రతిభను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చాడు.

-మోసెస్ రాయల్ కు 2 లక్షల సాయం:

ఇదే సమయంలో వెన్ను కండరాల క్షీణత టైప్ 2 తో బాధపడుతున్న చిన్నారి మోసెస్ రాయల్ వైద్య పరీక్షల విషయం ప్రస్తావనకు వచ్చింది. చిన్నారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించాడు. ఈ సహాయంతో చిన్నారి వైద్య పరీక్షలు సకాలంలో జరిగి తదుపరి చికిత్సకు మార్గం సుగమం కానుంది.ఈ సందర్భంగా బత్తుల శ్రీనువాసు మాట్లాడుతూ.రికార్డులు సాధించడం తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు, యువత, రక్తదాతలు తమకు నచ్చిన మంచి పేర్లను సూచించాలని, అందులో అత్యుత్తమమైన పేరును ఎంపిక చేసి గ్రూపుకు నామకరణం చేయనున్నట్లు చెప్పారు. "ఈ గ్రూప్ పేరు కేవలం ఒక పేరు కాకుండా. జగ్గంపేటలో రక్తదానం, ప్రాణదానం, సేవాభావానికి ప్రతీకగా నిలవాలని. అందుకే ప్రజల నుంచే మంచి పేరు రావాలని కోరుకుంటున్నాం" అని సూర్యచంద్ర పేర్కొన్నారు.రక్తదాతల వివరాలను రక్తగ్రూపుల వారీగా నమోదు చేసి, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి సకాలంలో రక్తం అందేలా ఈ గ్రూప్‌ను నిరంతరం సేవలందించే విధంగా రూపొందించనున్నట్లు తెలిపారు.రక్తదానం ఒక దానం కాదు... ఒక ప్రాణానికి పునర్జన్మ." "అమరవీరుల త్యాగానికి రక్తదానమే ఘన నివాళి."పోలీస్ అమరవీరులు తమ ప్రాణాలను త్యాగం చేసి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచారని వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని మనం రక్తదానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడగలిగితే, అదే వారికి మనం అందించే నిజమైన నివాళి" అని సూర్యచంద్ర అన్నారు.జగ్గంపేట నియోజకవర్గంలోని యువత, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి అక్టోబర్ 21న జరిగే 500 మంది మెగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని, అలాగే

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా 500 మందితో మెగా రక్తదానం

-1,000 మంది రక్తదాతలతో ప్రత్యేక బ్లడ్ డోనర్స్ గ్రూప్ ఏర్పాటు

-పాటంశెట్టి సూర్యచంద్ర

జగ్గంపేట అక్టోబర్ 5 (కదిలించే వార్త):



భవిష్యత్తులో అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించేందుకు 1,000 మంది రక్తదాతల బృందంలో సభ్యులుగా చేరాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు

దేశ రక్షణ కోసం,ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ అమరులైన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారికి ఘనమైన నివాళిగా అక్టోబర్ 21వ తేదీన జగ్గంపేటలో 500 మందితో మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కేవలం నివాళులు అర్పించడంతోనే ఆగిపోకుండా, వారి త్యాగస్ఫూర్తితో ప్రజల ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనే ఉద్దేశంతో ఈ మెగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అత్యవసర సమయంలో రక్తం అందక ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో జగ్గంపేట నియోజకవర్గంలో 1,000 మంది రక్తదాతలతో ప్రత్యేక బ్లడ్ డోనర్స్ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సూర్యచంద్ర వెల్లడించారు.ఈ రక్తదాతల గ్రూప్‌కు ప్రజల భాగస్వామ్యంతో ఒక ప్రత్యేకమైన, స్ఫూర్తిదాయకమైన పేరును ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు

రాజపూడి పాఠశాలలో 8 అదనపు నూతన తరగతి గదులు ప్రారంభం







-విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట,అక్టోబర్ 05 (కదిలించే వార్త):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతోంది.జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన 8 అదనపు తరగతి గదులను జగ్గంపేట ఎమ్మెల్యే , తిరుమల తిరువతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ ఘనంగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో చిన్నారులతో కలిసి సహపంక్తి భోజనం చేసి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం అబ్జర్వర్, అమలాపురం రూరల్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి విద్యయే తొలి ప్రాధాన్యమని, నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థకు మహర్దశ పడుతోందని అన్నారు.గత ప్రభుత్వం పాఠశాలలను నిర్వీర్యం చేస్తే, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి పాఠశాలకు అన్ని మౌలిక వసతులు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్, డిజిటల్ బోధన కల్పిస్తోందని పేర్కొన్నారు.ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం పథకం కింద ఏడాదికి 15,000 రూపాయలు అందిస్తూ పేద విద్యార్థులకు భరోసాగా నిలుస్తున్నామని తెలిపారు.రాజపూడి పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ఇక్కడ బాలికల కోసం ఇంటర్మీడియట్ విద్యను ప్రారంభించి ప్లే స్కూల్ గా అభివృద్ధి చేశామని, అదేవిధంగా బాలురకు కూడా ఇంటర్మీడియట్ కావాలని గ్రామస్తులు కోరడంతో ఆ ప్రతిపాదనను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.కేవలం విద్య మాత్రమే కాకుండా రాష్ట్రానికి 24,000 కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు తీసుకువచ్చి లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.రాజపూడి గ్రామంలో ఇళ్లు లేని ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలం ఇప్పించే బాధ్యత నాదని, గత ప్రభుత్వం చాలీచాలని, ప్రమాదకర ప్రాంతాల్లో, గ్యాస్ పైప్ లైన్ పక్కన ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, అందుకే రాజపూడిలో ఆ స్థలాలను ఒక్కరూ తీసుకోలేదని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము,రాష్ట్ర డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, గెద్దాడ సత్యవేణి, పైడిపాల సూరిబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, పిల్లా చంటిబాబు, సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, చదరం చంటిబాబు, దాసరి సీతారామకృష్ణ, ఎమ్మార్వో రమేష్, ఎండిఓ చంద్రశేఖర్, ఎంఈఓ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోండ్రు సుబ్బారావు,విద్యా కమిటీ చైర్మన్ పెదగాడ శ్రీను,బత్తుల వెంకన్న, గనిశెట్టి సన్యాసిరావు, ముమ్మన దుర్గాప్రసాద్, బత్తుల స్వామి,గేద్దంఅచ్చిరాజు,వియ్యపుఅప్పలస్వామి,ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయం

-చిన్నారులు, తల్లులు, కుటుంబాల ఆరోగ్యం--పోషణలో కీలక పాత్ర

-సేవలను గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

.... హరీష్ బాబు

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 05:--





చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, కుటుంబాల ఆరోగ్యం మరియు పోషణ కోసం అంకితభావంతో క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయమని మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు అన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబరు 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా అంగన్‌వాడీ సేవల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా అంగన్‌వాడీ ఉత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు సోమవారం ధర్మవరం పట్టణంలోని యాదవ్ వీధి మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో బీజేపీ 13వ వార్డు ఇంచార్జ్ వరలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన హరీష్ బాబు అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్లను శాలువాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, వారి ఆరోగ్యం, ఎదుగుదలపై పర్యవేక్షణ చేయడం, గర్భిణులు, బాలింతలకు అవసరమైన ఆరోగ్య--పోషణ సూచనలు అందించడం వంటి అనేక బాధ్యతలను అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య, పోషణ, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి చేరేలా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్లు చేస్తున్న కృషి ఎంతో విలువైనదని హరీష్ బాబు పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లి--బిడ్డల ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, పోషకాహార లోపాన్ని నివారించడంలో వీరి పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడంలో ముందుండే అంగన్‌వాడీ, ఆశా సిబ్బందిని ప్రోత్సహించడం, వారి సేవలను గౌరవించడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని హరీష్ బాబు సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం గర్భిణీలకు బాలింతలకు అంగన్వాడి పోశం సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, అంబటి సతీష్, వరలక్ష్మి, గోపి, శారద, విజయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో గ్రామీణ తాగునీటి వసతుల బలోపేతం

Sri Sathya Sai District – JJM 2.0 Restructured / Revived SVS Schemes				
Mandal	No. of Villages / Schemes	No. of IMIS Schemes	Estimated Cost (Rs. Lakhs)	No. of Habs Covered
Bathalapalle	7	18	304.76	33
Dharmavaram	4	5	597.80	19
Mudigubba	9	14	232.86	38
Tadimarri	3	4	45.20	13
SUB-DIVISION TOTAL	23	41	1180.62	103



-జల్ జీవన్ మిషన్ 2.0 కింద రూ.11.80 కోట్లతో 23 పథకాల పునర్వ్యవస్థీకరణ

-ధర్మవరం మండలంలో రూ.5.97 కోట్లతో 19 ఆవాసాలకు తాగునీటి ప్రయోజనం

-103 ఆవాసాలకు తాగునీటి సౌకర్యం.. ధర్మవరం మండలంలోనే రూ.5.97 కోట్లతో 19 ఆవాసాలకు ప్రయోజనం

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 05:--

ధర్మవరం నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన, సురక్షితమైన నిరంతర తాగునీటి సౌకర్యాన్ని అందించేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ చొరవ, సహకారంతో జల్ జీవన్ మిషన్ (జేజీవీ) 2.0 కింద పునర్వ్యవస్థీకరించిన, పునరుద్ధరించిన ఎన్‌వీఎస్ (ఎఫ్ఎం) పథకాలను అమలు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం, ఇప్పటికే ఉన్న నీటి సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు మంత్రి కార్యాలయం వివరించింది.

-రూ.11.80 కోట్లకు పైగా అంచనా వ్యయంతో 41 ఐఎంఐఎస్ పథకాలు...

ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లో మొత్తం 23 గ్రామాలు/పథకాలకు సంబంధించి 41 ఐఎంఐఎస్ పథకాలను జల్ జీవన్ మిషన్ 2.0 కింద పునర్వ్యవస్థీకరించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ పథకాల మొత్తం అంచనా వ్యయం రూ.1,180.62 లక్షలు అంటే రూ.11.80 కోట్లకు పైగా ఉందని పేర్కొంది. వీటి ద్వారా మొత్తం 103 ఆవాసాలకు తాగునీటి వసతులు మరింత మెరుగుపడనున్నాయని వివరించింది.

-ధర్మవరం మండలానికి రూ.5.97 కోట్లతో పథకాలు...

ధర్మవరం మండలంలో 4 గ్రామాలు/పథకాలకు సంబంధించి 5 ఐఎంఐఎస్ పథకాలను పునర్వ్యవస్థీకరించనున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. వీటి కోసం రూ.597.80 లక్షలు అంటే దాదాపు రూ.5.98 కోట్ల అంచనా వ్యయం ఉండగా, వీటి ద్వారా 19 ఆవాసాలకు తాగునీటి వసతి ప్రయోజనం చేకూరనుందని తెలిపింది. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను గుర్తించి, అవసరమైన చోట్ల పథకాలను పునరుద్ధరించి ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొంది.

-బత్తలపల్లి మండలంలో 33 ఆవాసాలకు ప్రయోజనం..

బత్తలపల్లి మండలంలో 7 గ్రామాలు/పథకాలకు సంబంధించి 18 ఐఎంఐఎస్ పథకాలను పునర్వ్యవస్థీకరించగా, వీటి అంచనా వ్యయం రూ.304.76 లక్షలుగా ఉందని మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ పథకాల ద్వారా 33 ఆవాసాలకు తాగునీటి వసతులు అందుబాటులోకి రానున్నాయని వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా వ్యవస్థలను అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొంది.

-ముదిగుబ్బలో 38 ఆవాసాలకు తాగునీటి వసతులు...

ముదిగుబ్బ మండలంలో 9 గ్రామాలు/పథకాలకు సంబంధించి 14 ఐఎంఐఎస్ పథకాలను పునర్వ్యవస్థీకరించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. వీటి అంచనా వ్యయం రూ.232.86 లక్షలు కాగా, మొత్తం 38 ఆవాసాలకు ఈ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరనుందని వివరించింది. ఇప్పటికే ఉన్న నీటి వనరులు, సరఫరా వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు అవసరమైన చోట్ల పథకాలను పునరుద్ధరించడం ద్వారా గ్రామీణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటమే లక్ష్యమని పేర్కొంది.

-తాడిమర్రి మండలంలో 13 ఆవాసాలకు ప్రయోజనం...

తాడిమర్రి మండలంలో 3 గ్రామాలు/పథకాలకు సంబంధించి 4 ఐఎంఐఎస్ పథకాలను పునర్వ్యవస్థీకరించినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. వీటి అంచనా వ్యయం రూ.45.20 లక్షలు కాగా, 13 ఆవాసాలకు తాగునీటి వసతులు మెరుగుపడనున్నాయని తెలిపింది. ఆయా ప్రాంతాల్లో ప్రజల అవసరాలను వరిగణనలోకి తీసుకుని తాగునీటి సరఫరాను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించింది.

-ప్రతి గ్రామీణ కుటుంబానికి సురక్షితమైన తాగునీరు లక్ష్యం...

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చూడటమే జల్ జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యమని మంత్రి కార్యాలయం పేర్కొంది. ఈ క్రమంలో గతంలో వివిధ కారణాలతో నిలిచిపోయిన, పునరుద్ధరణ లేదా పునర్వ్యవస్థీకరణ అవసరమైన తాగునీటి పథకాలను గుర్తించి వాటిని తిరిగి ప్రజలకు ఉపయోగపడేలా చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది.

-మంత్రి సత్యకుమార్ చొరవతో మౌలిక వసతులకు ప్రాధాన్యత...

ధర్మవరం నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి కార్యాలయం పేర్కొంది. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. తాగునీరు వంటి ప్రాథమిక అవసరాల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నదే మంత్రి సత్యకుమార్ యాదవ్ లక్ష్యమని వివరించింది.

-ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందేలా చర్యలు...

జల్ జీవన్ మిషన్ 2.0 కింద చేపడుతున్న ఈ పథకాల ద్వారా ఆయా గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థలు మరింత బలోపేతం అవుతాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. మొత్తం 23 గ్రామాలు/పథకాలు, 41 ఐఎంఐఎస్ పథకాలు, రూ.1,180.62 లక్షల అంచనా వ్యయంతో 103 ఆవాసాలకు ప్రయోజనం కలిగేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. ముఖ్యంగా ధర్మవరం మండలంలో రూ.597.80 లక్షల అంచనా వ్యయంతో 19 ఆవాసాలకు ప్రయోజనం చేకూరనుండటం ద్వారా గ్రామీణ తాగునీటి వసతులు మరింత మెరుగుపడనున్నాయని మంత్రి కార్యాలయం వివరించింది.

బుక్కరాయసముద్రం కేజీబీవీలో విద్యార్థినికి సకాలంలో వైద్య సహాయం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

బుక్కరాయసముద్రం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)లో పదవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని తన స్నేహితులతో ఏర్పడిన చిన్నపాటి మనస్పర్థల కారణంగా మనస్తాపానికి గురై, బాత్రూమ్ శుభ్రపరిచేందుకు ఉపయోగించే ఫినాయిల్‌ను నీటితో కలిపి, టీ కప్పు పరిమాణంలో ఉన్న గ్లాసులో తీసుకుని మింగిన ఘటన చోటుచేసుకుంది. విద్యార్థిని ఫినాయిల్ తాగడాన్ని గమనించిన తోటి విద్యార్థిని వెంటనే ఏఎన్ఎంకు సమాచారం అందించింది. ఏఎన్ఎం వెంటనే స్పందించి, తన విధుల్లో భాగంగా ప్రాథమిక చర్యలు చేపట్టి, విద్యార్థినికి వాంతులు చేయించారు. అనంతరం వెంటనే బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి 108 అంబులెన్స్ ద్వారా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విద్యార్థినిని పరీక్షించి, ఆమె ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, ఎటువంటి తీవ్రమైన ఆరోగ్య సమస్య లేదని తెలిపారు. అవసరమైన ప్రాథమిక వైద్య చికిత్స అందించారు. అనంతరం తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు విద్యార్థినిని మెరుగైన పర్యవేక్షణ కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో విద్యార్థినికి సకాలంలో స్పందించి, తక్షణ వైద్య సహాయం అందించడంలో కేజీబీవీ సిబ్బంది చొరవను విద్యార్థిని తల్లిదండ్రులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సమగ్ర శిక్ష ఏపీసీ శ్రీమతి టీ. శైలజ మరియు జిసిడిఓ కే కవిత ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినిని పరామర్శించారు.

జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఐసీఏఐలో కెరీర్ అవకాశాలపై అవగాహన కార్యక్రమం"





జగ్గంపేట అక్టోబర్ 5 (కదిలించే వార్త):

జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు ఆధ్వర్యంలో, వాణిజ్యశాస్త్ర విభాగం ఇన్చార్జి డా. జి. సురేష్ సమన్వయంతో విద్యార్థులకు"ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా "లో కెరీర్ అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకినాడకు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ జి. శ్రవణ్ కుమార్ వనరుల వ్యక్తిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో వాణిజ్య విద్యార్థులకు ఐసీఏఐ లో ఉన్న విస్తృతమైన కెరీర్ అవకాశాలను వివరించారు. చార్టర్డ్ అకౌంటెన్సీ కోర్సు ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయిలో కెరీర్ను నిర్మించుకోవచ్చని, విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు.అనంతరం వాణిజ్యశాస్త్ర విభాగం ఇన్చార్జి డా. జి. సురేష్ వనరుల వ్యక్తి జి. శ్రవణ్ కుమారు విద్యార్థులకు పరిచయం చేసి,ఐ సి ఏ ఐ ప్రాముఖ్యత, చార్టర్డ్ అకౌంటెన్సీ ద్వారా లభించే ఉద్యోగ మరియు వృత్తిపరమైన అవకాశాలపై మాట్లాడారు.తదువరి వనరుల వ్యక్తి జి. శ్రవణ్ కుమార్, చార్టర్డ్ అకౌంటెంట్, కాకినాడ విద్యార్థులను ఉద్దేశించి ఐసీఏఐ ,చార్టర్డ్ అకౌంటెన్సీ కోర్సు విధానం, పరీక్షల స్వరూపం, కెరీర్ అవకాశాల గురించి సమగ్రంగా వివరించారు. ఈ కోర్సులో విద్యార్థులు ఎదుర్కొనే వివిధ సమస్యలు, సవాళ్లను వివరించడంతో పాటు వాటిని అధిగమించడానికి అవసరమైన ప్రణాళిక, సమయపాలన, నిరంతర సాధన, ఏకాగ్రత వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు.విద్యార్థులు తమ సందేహాలను వనరుల వ్యక్తిని అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఐసీఏఐ లో కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు, చార్టర్డ్ అకౌంటెన్సీని కెరీర్ ఎంచుకునే దిశగా ప్రేరణ కలిగించింది.

జగ్గంపేటలో మెగా కిసాన్ మేళా

-ఈ నెల 7న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా భారీ రైతు సదస్సు

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం పలికిన వ్యవసాయ శాఖ ఏడి జి శ్రీనివాస్



జగ్గంపేట,అక్టోబర్ 05 (కదిలించే వార్త) :

రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు జగ్గంపేటలో భారీ కిసాన్ మేళా నిర్వహించనున్నారు.ఈ నెల 7వ తేదీన జగ్గంపేట డిగ్రీ కళాశాల సమీపంలోని కాపు కల్యాణ మండపంలో భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో ఈ కిసాన్ మేళా జరగనుంది.ఈ మేళాకు జగ్గంపేట ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ మేరకు స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గరిమెల్ల శ్రీనివాస్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మాట్లాడుతూ ఈ మేళాలో రైతులు శాస్త్రీయ పద్ధతులు తెలుసుకొని వ్యవసాయ సమస్యలపై పరిష్కారాలు తెలుసుకుంటారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కిసాన్ మేళాలో ముఖ్యంగా పంటల సాగు మరియు సాంకేతికత,సిరికల్చర్ – పట్టు కట్టు, పట్టు పరిశ్రమ మరియు తేనెటీగల పెంపకం,తోటల పంటలు – వండ్లు, కూరగాయలు మరియు పూల పంటలు,మత్స్య శాఖ – చేపల పెంపకం, మెరక చేపల పెంపకం,పశుసంవర్ధక శాఖ – డెయిరీ, మేకలు, గొర్రెలు, పశు ఆరోగ్యం,రైతు సాధికార సంస్థ వంటి అంశాలపై నిపుణులచే అవగాహన కల్పిస్తారని తెలిపారు.అదేవిధంగా వరి, ఆయిల్ పామ్, కొబ్బరి, అరటి, మామిడి, కూరగాయలు, పండ్లు, మత్స్య, పశుసంవర్ధక శాఖల స్టాళ్లు ఏర్పాటు చేసి రైతులకు నూతన పంగడాలు, ఆధునిక యంత్రాలను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు.కావున జగ్గంపేట నియోజకవర్గంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కిసాన్ మేళాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వ్యవసాయ శాఖ అధికారి ఎన్ నరసింహ, క్లస్టర్ ఇంచార్జి బస్వా చినబాబు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల భయంతోనే వైయస్సార్ సీపీ శ్రేణులపై దాడులు

-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.

-పామిడి మండలం వైయస్సార్ సీపీ నాయకుడు మహేష్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండించిన -అనంత, శివరామిరెడ్డి, వై వెంకటరామిరెడ్డి





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

రానున్న స్థానిక ఎన్నికల భయంతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై కూటమి గుండాలు దాడులు చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. ఆదివారం రాత్రి పామిడి మండలం కేంద్రంకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహేశ్వర్ రెడ్డి పై కొందరు వ్యక్తులు ముసుగులు ధరించి దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేశ్వర్ రెడ్డిని అనంతపురం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి లు పరామర్శించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డిని కలిసి దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రెడ్ బుక్ పేరుతో వైయస్సార్ సీపీ శ్రేణులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమకేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. గుంతకల్ నియోజకవర్గంలో గతంలో ఇలాంటి సంస్కృతి ఎన్నడూ లేదని, ప్రస్తుతం కొత్తగా ముసుగులు ధరించి దాడులకు పాల్పడుతూ కొత్త సంస్కృతిని తీసుకు వచ్చారని విమర్శించారు. అనంతపురం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. మహేష్ రెడ్డి పై దాడిని పాల్పడిన వారిని వెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో వైయస్సార్ సీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేసి తాము లబ్ధి పొందాలని కూటమి నాయకులు ఆలోచిస్తున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వెనకడుగు వేయకుండా గెలుపే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు.

విద్యార్థుల సమగ్ర వికాసానికి 'విద్యా వికాసం--విద్యా వాహిని'

-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడమే విద్యా వికాసం--విద్యా వాహిని లక్ష్యం

-పర్యావరణ పరిరక్షణపై డ్రాయింగ్ పోటీలు.. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

-విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం... హరీష్ బాబు





ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 05:--

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ, వారిలో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు విద్యా వికాసం--విద్యా వాహిని కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు.

-విద్యార్థుల సమగ్ర అభివృద్ధే 'విద్యా వికాసం--విద్యా వాహిని' లక్ష్యం...

మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో, సంస్కృతి సేవా సమితి సహకారంతో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వికాసం--విద్యా వాహిని కార్యక్రమాలు కొనసాగుతున్నాయని హరీష్ బాబు తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాల్లో మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత, కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత వంటి విభిన్న అంశాల్లో అభివృద్ధి చెందేలా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు పేర్కొన్నారు.

-పర్యావరణ పరిరక్షణపై డ్రాయింగ్ పోటీలు...

ఈ కార్యక్రమాల్లో భాగంగా ధర్మవరం పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ హైస్కూల్, పోతుకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో ఇటీవల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు హరీష్ బాబు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యత, పరిశుభ్రమైన పరిసరాలు, చెట్ల ఆవశ్యకత తదితర అంశాలను తమ సృజనాత్మకత ద్వారా చిత్రాల రూపంలో విద్యార్థులు చాటిచెప్పారని పేర్కొన్నారు. డ్రాయింగ్ వంటి సృజనాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను గుర్తుచేసే అవకాశం లభిస్తుందని హరీష్ బాబు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ వంటి ముఖ్యమైన సామాజిక అంశాలను చిన్న వయస్సులోనే విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా భవిష్యత్ తరాల్లో ప్రకృతి పట్ల బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందుతుందని పేర్కొన్నారు.

-ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం...

పర్యావరణ పరిరక్షణ అంశంపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. హరీష్ బాబు, ఏకలవ్య ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రశాంత్, పాఠశాలల ప్రిన్సిపాళ్లు పద్మావతి, గోపాలకృష్ణ తదితరులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను హరీష్ బాబు ప్రశంసిస్తూ.... ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాటు సమాజంపైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వివిధ సృజనాత్మక, విజ్ఞాన, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని అవకాశాలు...

ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, వారి ప్రతిభను వెలికితీసేందుకు విద్యా వికాసం--విద్యా వాహిని ద్వారా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు హరీష్ బాబు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా, సృజనాత్మక, విజ్ఞాన, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య, అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హరీష్ బాబు సూచించారు. అనంతరం 28వ వార్డు మున్సిపల్ ప్రైమరీ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న విద్యా వికాసం కేంద్రాన్ని సాయంత్రం హరీష్ బాబు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రశాంత్, పాఠశాలల ప్రిన్సిపల్ పద్మావతి, గోపాలకృష్ణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ గౌడ్, పోతుకుంట రాజు, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, అంబటి సతీష్, బిల్లే శీన, కుంచువు నారప్ప, రవి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ త్రిశూల్ డ్రగ్స్ రహిత సమాజం... మహిళలకు రక్షణ.. రోడ్డు భద్రతే లక్ష్యం





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు... ఈరోజు జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలు, ప్రాంతాలలో " ఆపరేషన్ త్రిశూల్ " కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు, మహిళలు, బాలికలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.

-ఆపరేషన్ త్రిశూల్ ప్రధాన లక్ష్యాలు:

-డ్రగ్స్ నిర్మూలన - మహిళలు, బాలికలపై నేరాల నియంత్రణ -రోడ్డు ప్రమాదాల నియంత్రణ ఆయా పోలీసులు మాట్లాడుతూ... యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా సమస్య ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, మహిళలు మరియు బాలికల సహాయం కోసం 112, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారానికి 1972కు సమాచారం అందించాలని తెలిపారు. డ్రగ్స్‌కు నో చెప్పండి... మహిళలు, బాలికలకు అండగా నిలుద్దాం... ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం... సురక్షిత సమాజాన్ని నిర్మిద్దాం

ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి తాగునీరు ఇస్తాం.. పరిటాల సునీత



-రూ. 157 కోట్లతో జల్ జీవన్ మిషన్ అమరజీవి జలధార పనులకు శ్రీకారం

-ఆకుతోటవల్లి పంచాయతీలో రూ.40 లక్షలతో OHSR పథకం ప్రారంభం

-రూ. 20 లక్షల నిధులతో సి.సి. రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

-అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

రాప్తాడు నియోజకవర్గంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి.. ఇంటింటికీ నీరు అందేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. 'జల్ జీవన్ మిషన్ అమరజీవి జలధార' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గానికి రూ.157 కోట్లు మంజూరు కాగా, అందులో అనంతపురం రూరల్ మండలానికి రూ. 72 కోట్లు కేటాయించినట్లు ఆమె తెలిపారు. ఆకుతోటపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ సమీపంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ (ఓహెచ్ఎస్ఆర్) పథకాన్ని ప్రారంభించారు. మొత్తం 200 కుటుంబాలకు తాగునీరు అందించే ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ ప్రారంభోత్సవంలో ఎస్కేయూ వి.సి.ప్రొఫెసర్ జ్యోతి కుమార్, రిజిస్ట్రార్ రమేష్, అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎస్కేయులో సి.సి. రోడ్లు కావాలని రిజిస్ట్రార్ కోరగా.. ఎమ్మెల్యే సునీత దీనికి అంగీకరించారు. రోడ్లు మంజూరు చేయించి పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ--3.0' కార్యక్రమంలో భాగంగా, ఆకుతోటపల్లి పంచాయతీలో రూ. 20 లక్షల వి.బి.జి.రామ్.జి నిధులతో చేపట్టనున్న సి.సి. రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పరిటాల సునీత భూమి పూజ చేశారు. స్థానిక నాయకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. భూమి పూజ అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామని మాట ఇచ్చామని.. ఇచ్చిన మాటను నేడు జలధార వథకం ద్వారా నిలబెట్టుకుంటున్నామన్నారు. అనంతపురం రూరల్ పరిధిలో ఈ ఏడాది డిసెంబర్ నాటికి తాగునీటి సమస్య లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నట్లు చెప్పారు. పైప్‌లైన్లు, బోర్లు వేసి ఎక్కడ నీటి సమస్య ఉన్నా పరిష్కరిస్తున్నామన్నారు. తాగునీటి ట్యాంక్ నిర్మాణ స్థలం కేటాయింపులో ఐఏఎస్ కోన శశిధర్ ప్రత్యేక







చొరవ తీసుకున్నారన్నారు. అధికారులు కోరినట్లుగా యూనివర్సిటీ క్వార్టర్స్‌కు కూడా తాగునీరు అందిస్తామన్నారు. మాట ఇస్తే తప్పని చరిత్ర పరిటాల కుటుంబానిదన్నారు. పరిటాల రవి భౌతికంగా దూరమై 22 ఏళ్లు గడిచినా, నేటికీ ఎస్కేయూ వీసీ లాంటి గొప్ప మేధావులు ఆయన సేవా నిరతిని గుర్తుచేసుకోవడం గర్వంగా ఉందన్నారు. యూనివర్సిటీలో ఉన్న ఏ సమస్యలనైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ గార్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలో జలధార పనులకు రూ. 157 కోట్లకు పైగా నిధులు కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ పథకంలో భాగంగా పైప్‌లైన్ పనులు జరిగేటప్పుడు ప్రజలు, అధికారులకు సమన్వయంతో సహకరించాలి అని పిలుపునిచ్చారు. వారు సహకరిస్తేనే పనులు ముందుకు సాగుతాయని ఎమ్మెల్యే సునీత అన్నారు

కేంద్ర ప్రభుత్వం ఊహించని అభివృద్ధిని ముఖ్యమంత్రి చేస్తున్నారు..ఎమ్మెల్యే అమిలినేని















-గత కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాల్లో రోడ్డు కూడా వేయకుండా ఆపేశారు..నేడు వాటిని కూటమి ప్రభుత్వం సాకారం చేస్తోంది..

-ఎమ్ ఎస్ రాజుని అనేక కష్టాలు పెట్టి, అనేక కేసులు కూడా పెట్టారు..ఏమాత్రం వెనకడుగు వేయకుండా చంద్రబాబు వెంట నడిచారు..

శింగనమల నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం ఊహకందని అభివృద్ధిని చేస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్ ఎస్ రాజు స్వగ్రామం అలంకరాయునిపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి శ్రీ, పల్లె సిందురా రెడ్డి, గుమ్మనూరు జయరామ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తో కలసి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం అప్పటి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్ ఎస్ రాజు గారిని అనేక ఇబ్బందులు పెట్టడమే కాకుండా అనేక కేసులు పెట్టి వేదించారని అయినప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చంద్రబాబు నాయుడి వెంట నడిచారని అందుకు ప్రతి ఫలంగా పార్టీ కూడా ఆయన కష్టాన్ని గుర్తించిందని అన్నారు..కేవలం వైసీపీ పార్టీనే కాకుండా అంతకు ముందున్న కాంగ్రెస్ పార్టీ కూడా ఆయన స్వంత గ్రామానికి ఒక్క రోడ్డు కూడా నిర్మించకుండా అడ్డుకుందని, వైసీపీ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని, నాటి వైసీపీ కాంట్రాక్టర్లు వాటిని కూడా దోచుకుని ప్రజలను మోసం చేశారని, గడిచిన ఐదేళ్లు రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామానికి కూడా అభివృద్ధి ఫలాలు అందలేదని, కూటమి ప్రభుత్వంలో నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రతి ఒక్క గ్రామాన్ని ప్రజలు మెచ్చేలా అభివృద్ధి చేస్తున్నారని, మొన్ననే మదనపల్లెలో లక్ష కోట్ల రూపాయలతో రాయలసీమను ఉద్యాన హబ్ గా తీర్చిదిద్దే హార్టికల్చర్ హబ్ ను ప్రారంభించారని తద్వారా మన అనంతపురం జిల్లాకు మరింత మేలు జరుగుతుందన్నారు..స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న వేల జగన్ కొత్త రాగం ఎంచుకున్నాడని ప్రతి చోట మన వాళ్ళు పోటీలో ఉండాలని ఎక్కడైతే పోటీలో లేకపోతే అక్కడ ఎమ్మెల్యే టికెట్లు రావని చెబుతూ ఎలాగైనా అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని ప్రజలు ఎవరు కూడా అలాంటి వారి మాటలు పట్టించుకోకుండా అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.



కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో ప్రగతి సాధ్యం

-వల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత


-చెన్నేకొత్తపల్లి మండలంలో రూ.60లక్షల సి.సి రోడ్ల పనులకు భూమి పూజ

-గత ఐదేళ్లలో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే సునీత విమర్శలు

-ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 05

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామాలను ప్రగతి పథంలో నడిపించుకుందామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం చెన్నేకొత్తపల్లి మండలం గొల్లవాండ్లపల్లి, ఉప్పర వాండ్ల కొట్టాల గ్రామాల్లో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్ల పనులకు ఆమె భూమి పూజ చేశారు. గొల్లవాండ్లపల్లిలో రూ. 25 లక్షలు, ఉప్పర వాండ్ల కొట్టాల గ్రామంలో రూ.35 లక్షల విలువైన రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గొల్లవాండ్లపల్లి కుంటకు సాగునీరు అందించాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు. అలాగే రేషన్ షాపునకు వెళ్లే రహదారి సమస్యను పరిష్కరించాలని విన్నవించగా..



ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చేశామని, ఆ తర్వాత వచ్చిన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ వథకాల ద్వారా పెద్ద ఎత్తున నిధులను తీసుకొస్తున్నామని చెప్పారు. వీ.బీ.జీ.రామ్.జీ వంటి ప్రతిష్టాత్మక పథకాల ద్వారా నియోజకవర్గంలో ఎన్నో రహదారులను నిర్మించామని, గ్రామాల్లో ఎక్కడా తాగునీటి కొరత లేకుండా చూస్తున్నామని స్పష్టం చేశారు. హార్టికల్చర్ హబ్ ద్వారా మన ప్రాంత రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు మేలు చేయడంతో పాటు ఆ ప్రాంత రూపురేఖలు మార్చే విధంగా వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ రోజు ఉద్యాన రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి ఇటీవల వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా భారీగా నిధులు మంజూరయ్యాయని ఆమె వివరించారు. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని ప్రజలంతా గమనించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం నాగసముద్రం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నరసింహులు అనారోగ్యంతో ఇటీవల మరణించగా.. వారి నివాసానికి ఎమ్మెల్యే పరిటాల సునీత వెళ్లారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో 'పీజీఆర్ఎస్'







-గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసరావు, అనంతపురం డీఎస్పీ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో 90 వినతుల స్వీకరణ

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS ఆదేశాల మేరకు సోమవారం అనంతపురంలోని జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 'ప్రజల ఫిర్యాదుల పరిష్కార వేదిక' (PGRS) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసరావు, అనంతపురం డీఎస్పీ కరుణాకర్ రావులు పాల్గొని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు మొత్తం 90 పిటీషన్లు నమోదయ్యాయి. ఇందులో కుటుంబ తగాదాలు, సివిల్ వివాదాలు, ఆర్థిక మోసాలు మరియు సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రధానంగా ఉన్నాయి. ఈ సందర్భంగా డీఎస్పీలు మాట్లాడుతూ... ఎస్పీ గారి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం చూపడమే లక్ష్యంగా పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అందిన ప్రతి వినతిపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. అర్జీలపై వెంటనే స్పందించి, నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఇస్కాన్ సంస్థ సహకారంతో PGRS కు విచ్చేసిన పిటీషనర్లు, వారి సహాయకులకు ఉచితంగా భోజనం ఏర్పాటు చేయించారు

సాధారణ మున్సిపల్ ఎన్నికలు – 2026 పై ప్రాంతీయ స్థాయి సమీక్ష సదస్సు









అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

అనంతపురం నీలం రాజశేఖర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ (NH-44,) నందు ఈరోజు ఉదయం 10:00 గంటలకు సాధారణ మున్సిపల్ ఎన్నికలు – 2026 కు సంబంధించిన ప్రాంతీయ స్థాయి సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జణఉఫూా డా. సంపత్ కుమార్, IAS గారు హాజరై, మున్సిపల్ సాధారణ ఎన్నికల 2026 నిర్వహణపై క్షుప్తంగా దిశానిర్దేశం చేశారు. అనంతరం అడిషనల్ డైరెక్టర్ శ్రీ రవీంద్ర బాబు ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ ప్రాంతీయ సదస్సుకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, అనంతపురం రీజియన్ పరిధిలోని అనంతపురం, కర్నూలు, కడప, తిరుపతి ఉమ్మడి జిల్లాల మున్సిపల్ కమిషనర్లందరూ, మరియు ఆయా మున్సిపాలిటీల ఎన్నికల నిమిత్తం నియమించబడిన ఎలక్షన్ అధికారులు, రిటర్నింగ్ ఆఫీసర్లు, సిబ్బంది హాజరయ్యారు. అడిషనల్ డైరెక్టర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ, ప్రస్తుతము ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాజ, ఝా, దీజ, మహిళా రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ పూర్తయిందని, తదుపరి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన పిదప పాటించవలసిన నియమాలను అనగా 1. ఎన్నికల నోటిఫికేషన్: రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే రిటర్నింగ్ ఆఫీసర్లు పాటించాల్సిన నియమాలు. . నామినేషన్ దాఖలు విధానం: అభ్యర్థులు Forఎ-3 లో నామినేషన్ దాఖలు చేయాలి. దానితో పాటు – – రూ. 5,000/- (SC/ST\£" రూ. 2,500/-) డిపాజిట్ – కుల ధృవీకరణ పత్రం (రిజర్వుడు వార్డులకు) – ఆస్తి-అప్పులు, క్రిమినల్ కేసులకు సంబంధించిన అఫిడవిట్ – ఓటరు జాబితాలో పేరు ఉన్నట్లు ధృవీకరణ పత్రాలు జత చేయాలి. – నామినేషన్ ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు మాత్రమే స్వీకరించబడుతుంది. 3. పరిశీలన (Scrutiny): నామినేషన్ల దాఖలు గడువు ముగిసిన మరుసటి రోజు రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలో వరిశీలన జరుగుతుంది. అభ్యర్థి సమర్పించిన పత్రాల్లో లోపాలు, అఫిడవిట్ లో తప్పులు ఉంటే తిరస్కరించడం జరుగుతుంది. 4. ఉపసంహరణ (Withdrawal): పరిశీలన తర్వాత అభ్యర్థులు తమ నామినేషన్ల ఉవసంహరిన. 5. తుది జాబితా ఢ గుర్తుల కేటాయింపు: ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత ఫైనల్ అభ్యర్థుల జాబితాను ప్రకటించి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు రిజర్వు గుర్తులు, స్వతంత్ర అభ్యర్థులకు రాష్ట్ర ఎన్నికల సంఘం జాబితా నుండి గుర్తులను కేటాయించడం. ఈ ప్రక్రియ అంతా పూర్తి పారదర్శకంగా, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని అధికారులకు జణఉఫూా సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కమిషనర్ యం జయకృష్ణ. IAS, అనంతపురం =ణఫూా నాగరాజు, APFIణజ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథ్, అనంతపురము కమిషనర్ యం జస్వంత రావు,కర్నూలు కమిషనర్ చల్లా ఓబులేసు, చిత్తూరు కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి, కడప కమిషనర్ భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో, పరిష్కరించాలి







-వీజీఆర్ఎన్‌కు 473 అర్జీదారులు

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

లివీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించే ప్రతి దరఖాస్తును అత్యంత నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, కిరణ్మయి ,వెంకట నారాయణ, రమేష్ రెడ్డి ఆయా శాఖల జిల్లా అధికారులు, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార నివేదిక కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి, పారదర్శకతతో, అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా గడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా బాధితుల ఆర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 278 రెవెన్యూ, 195 సాధారణ అర్జీలు మొత్తం 473 అర్జీలు వచ్చాయి.



ఈ అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

-అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

-'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 357 అర్జీలు స్వీకరణ

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,అక్టోబర్,05:

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (PGRS) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 357 అర్జీలు రాగా, వాటిపై తగు చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,ఎస్‌డిసి విజయ కుమారి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ఉదారత చాటుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

-వినతి వచ్చిన వెంటనే స్పందించి వీల్ చైర్లు మంజూరు చేసిన జాయింట్ కలెక్టర్

-నలుగురు దివ్యాంగులకు స్వయంగా సహాయ ఉపకరణాలు అందజేత

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 05:

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ తన ఉదారతతో మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం పుట్టపర్తిలోని రెవెన్యూ భవనంలో నందు జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న సమయంలో కదిరి డివిజన్‌కు చెందిన పలువురు దివ్యాంగులు తమకు నడవడానికి వీల్ చైర్లు అవసరమని జాయింట్ కలెక్టర్ గారిని వేడుకున్నారు. అర్జీదారుల పరిస్థితిని చూసి వెంటనే స్పందించిన జేసీ గారు, వికిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించి అక్కడికక్కడే తక్షణ సహాయాన్ని మంజూరు చేశారు.అనంతరం దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు. లబ్ధిదారుల వివరాలు: వి. నవీన్ కుమార్ రెడ్డి (గాండ్లపెంట) రామాంజులు (కదిరి పట్టణం) బి. రమాదేవి (బోయపల్లి) ఆంజనేయులు (కదిరి పట్టణం) సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించి తమకు వీల్ చైర్లు అందజేయడం పట్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు జిల్లా జాయింట్ కలెక్టర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



వికిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పర్యవేక్షకులు బి. అనిల్, కార్యాలయ సహాయకులు గంగాద్రి, ఇతర జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం కోవూరునగర్ వృద్ధురాలి నమ్మకద్రోహం హత్య కేసును 5 గంటల్లోనే ఛేదించిన అనంత జిల్లా పోలీసులు

-నిందితుడి అరెస్ట్ ...బంగారు కమ్మలు, కట్టర్ బ్లేడు స్వాధీనంలి

-హత్య కేసును ఛేదించిన పోలీసు బృందాలకు జిల్లా ఎస్పీ అభినందనలులి





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

రక్త సంబంధాన్ని కాలరాస్తూ కాసుల కక్కుర్తితో వరుసకు బామ్మనే దారుణంగా హత్య చేసిన కిరాతక మనవడి ఉదంతాన్ని అనంతపురం జిల్లా పోలీసులు మెరుపు వేగంతో ఛేదించారు. ఫిర్యాదు అందిన కేవలం 5 గంటల వ్యవధిలోనే హంతకుడిని పట్టుకుని అతని కన్ఫెషన్ మేరకు దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకుని పోలీసులు తమ అద్భుత పనితీరును చాటుకున్నారు.

ఘటన వివరాలు :

అనంతపురం టౌన్, కోవూర్ నగర్‌లో నివాసముంటున్న మీసాల సన్నాగులు (87) అనే వృద్ధురాలు సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు.. రోకలి కట్టెతో ఆమె తలపై బలంగా బాది దారుణంగా హత్య చేశాడు. అనంతరం కట్టర్ బ్లేడుతో ఆమె చెవులు కోసి, చెవులకు ఉన్న బంగారు కమ్మలను దోచుకెళ్లాడు. సమాచారం అందుకున్న వెంటనే ఫోర్త్ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు అనంతపురం డీఎస్పీ కరుణాకర్ రావు పర్యవేక్షణలో అనంతపురం నగర సి.ఐ లు మరియు సిసిఎస్ సి.ఐ ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.

- బృందాల చాకచక్యం --- ఛేదన ఇలాలి :

సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించిన పోలీసులు, శాస్త్రీయ దర్యాప్తుతో పాటు అనుమానితుల కదలికలపై నిఘా ఉంచారు. శవ పంచనామా సమయంలో లభించిన రోకలి కట్టె, ఇతర సాక్ష్యాధారాల ఆధారంగా హతురాలికి వరుసకు మనవడైన లక్ష్మినారాయణ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పక్కాగా గుర్తించారు. సోమవారం రాత్రి స్థానిక రామనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద నిందితుడు లక్ష్మినారాయణను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి కన్ఫెషన్ మేరకు...అతని వద్ద నుంచి హతురాలి రెండు బంగారు చెవి కమ్మలతో పాటు నేరానికి ఉపయోగించిన కట్టర్ బ్లేడును స్వాధీనం చేసుకోవడం జరిగింది. హతురాలి సొంత మనవుడైన గోపాల్ కు నిందితుడు బావమరిది. నిందితుడి స్వగ్రామం పెద్దపప్పూరు మండలం చిక్కేపల్లి గ్రామం..

-పోలీస్ టీమ్‌కు జిల్లా ఎస్పీ ప్రశంసలులి :

దారుణం జరిగిన కొద్ది గంటల్లోనే సాంకేతిక పరిజ్ఞానం, సమయస్ఫూర్తితో నిందితుడిని పట్టుకుని కేసును ఛేదించిన ప్రత్యేక పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నేరం చేసిన వారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

జిల్లాలో ఈ-పంట నమోదు 100% పూర్తి కావాలి

-జల్ జీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

జిల్లాలో ఈ-పంట నమోదు 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఈ పంట నమోదు, మంచినీటి సమస్య, వి బి జి రాంజీ పనుల పురోగతి, స్కూల్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో పంట వేసిన రైతులందరూ ఈ-పంట నమోదు 100% పూర్తిచేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా తమ పంట ఈ పంట నమోదు కాలేదని రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతు వేసిన ప్రతి పంటకు నష్టపరిహారం అందాలంటే ఈ-పంట నమోదు తప్పక చేయాల్సి ఉంటుందన్నారు. గామీణ ప్రాంతాల్లో కూలీలందరికీ వి బి జి రాంజీ ద్వారా వనులు కల్పించాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టడంతో ప్రతి గ్రామవంచాయతీలో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి ఎంపీడీవోలు ఉపాధి పనుల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ నదుపాయం కల్పించాలన్నారు. నీటి సరఫరా చేసే వైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి వరకూ ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి పథకాల అమలు వనితీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా త్రాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి సాలు రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి శైలజ, డ్వామా పిడి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 14, 15వ తేదీల్లో పెన్షన్ అండ్ జీపీఎఫ్ అదాలత్

-ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ

అనంతపురం, కదిలించే వార్త

, అక్టోబర్ 05 :

ఆంధ్రప్రదేశ్, ప్రధాన అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ ఢ ఎంటైటిల్మెంట్స్) కార్యాలయం వారు అక్టోబర్ 14, 15 తేదీలలో అనంతపురం కలెక్టరేట్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్‌లో పెన్షన్ ఢ జీపీఎఫ్ అదాలత్‌ను నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షన్, జీపీఎఫ్, పదవీ విరమణ సేవలకు సంబంధించిన ఇతర అంశాలలో తక్షణ మార్గదర్శకత్వం, ఫిర్యాదుల పరిష్కారం, మద్దతును అందించడం ద్వారా పెన్షన్, జీపీఎఫ్ సేవల అందజేతను సరళతరం చేయడమే ఈ పౌర-కేంద్రీకృత కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు.



ప్రభుత్వ శాఖలతో మెరుగైన సమన్వయం, డిజిటల్ గవర్నెన్స్ కార్యక్రమాల ద్వారా పదవీ విరమణ ప్రయోజనాలను సకాలంలో ప్రాసెసింగ్ ను కూడా ఈ అదాలత్ ప్రోత్సహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తో పాటు సీనియర్ అధికారులు పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అఫీసర్లు (డీడీవోలు), పెన్షన్ శాంక్షనింగ్ అథారిటీలు (పీఎన్ఏలు) తో నేరుగా మాట్లాడి పెన్షన్, జీపీఎఫ్ కు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలకు సంబంధించి ఈ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత జిల్లాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, డీడీవోలు, పీఎన్ఏలు ఈ కార్యక్రమంలో పాల్గొని వేగవంతమైన, పారదర్శకమైన, ఇబ్బందులు లేని పదవీ విరమణ సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది..





















● రాష్ట్రానికి మంత్రిని కావచ్చు కానీ ఈ జిల్లా అభివృద్ధికి మాత్రం మొదటి కూలీగానే పనిచేస్తా..

● రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..

శింగనమల నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

శింగనమల మండలంలోని రాచేపల్లి పంచాయతీలో ఉన్న అలంకరాయని పేటలో సోమవారం సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ బికె.పార్థసారథి, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలంకరాయుని పేటలో సలకంచెరువు వెళ్లే మార్గంలోని కూతులేరు వంకపై రూ.3.50 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జికి మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు భూమిపూజ చేశారు. అలాగే పల్లె పండుగ--3.0లో భాగంగా రెండు సీసీ రోడ్లు, రెండు బస్సు షెల్టర్లు, రెండు వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. అంతకుముందు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.(– ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ?ఈ రోజు మేమందరం వేదిక మీద కూర్చుని ఉన్నామంటే, కార్యకర్తలు పల్లెల్లో కట్టెలు పట్టుకుని నిలబడి, ఎలక్షన్లలో కష్టపడి పోరాడడమే కారణం అని అన్నారు. అంగీలు చించుకుని, ఏ కష్టానికైనా సిద్ధపడి నిలబడిన మీ త్యాగాలను మేము పొద్దునా, రాత్రి ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం అని, ప్రతి ఒక్కరికి సలాం చేస్తున్నామన్నారు. ఈ జిల్లాలో ఎదురైన కష్టాలను, కన్నీళ్లను, బాధలను, ఫ్యాక్షన్ అణచివేతలను దగ్గరుండి చూశామని, ఫ్యాక్షన్‌ను తట్టుకుని నిలబడిన నాయకత్వాన్ని, బలైపోయిన కుటుంబాలను గుర్తుపెట్టుకున్నాం అని, ఆ త్యాగాల ప్రతిరూపమే నేడు ఈ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి అని పేర్కొన్నారు. ?నాడు ఫ్యాక్షన్ రాజకీయాల వల్ల ప్రజలకు అండగా నిలిచే నాయకుడు లేని పరిస్థితి ఉండేదని, కానీ నారా చంద్రబాబు నాయుడు గారు గట్టిగా నిలబడి, జిల్లాకు సాగు నీరు తెచ్చి, పరిశ్రమలు నెలకొల్పి, అభివృద్ధి బాటలో నడిపించారని, కాలర్ ఎగరేసి చెప్పేలా జిల్లాను తీర్చిదిద్దారన్నారు. ?గత పాలకులు ఐదేళ్లలో చేయలేని వనిని, మనం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే చేసి చూపించామని, 100 రోజుల్లోనే హంద్రీ–నీవా కాలువ పంప్‌ల సంఖ్యను 6 నుండి 12కి పెంచి, 700 కిలోమీటర్లకు పైగా లైనింగ్ పనులు పూర్తి చేసుకున్నామని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు.?రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిశీలిస్తే, గత ప్రభుత్వం రూ. 9.74 లక్షల కోట్ల భారీ అప్పుల భారాన్ని, ఉద్యోగుల బకాయిలను, కార్పొరేషన్ల బిల్లుల బకాయిలను మన నెత్తిపై పెట్టి వెళ్లిందని, అయినప్పటికీ, ఎన్ని కష్టాలు ఉన్నా సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నాం. అభివృద్ధి అనేది కూటమికి ఒక ''బ్రాండ్'' అని అన్నారు. నేను ఈ రాష్ట్రానికి మంత్రిని కావచ్చు, కానీ ఈ జిల్లాకు మాత్రం "మొదటి కూలీ''గానే పనిచేస్తానని ?ఈ జిల్లాలో అడుగుపెట్టిన రోజే చెప్పానని, ఈ రోజుకీ అదే మాటపై నిలబడి, ఒక కార్యకర్తగా, ఒక కూలీగా మీ సేవలో పనిచేయడానికి గర్వపడుతున్నానన్నారు. రాయలసీమలోనే కూటమికి కంచుకోటలా నిలిచిన ఈ జిల్లా గౌరవాన్ని ఎల్లప్పుడూ కాపాడుతామని స్పష్టం చేస్తున్నానన్నారు. – ?ప్రతినెల మొదటి తారీఖున ఉద్యోగుల జీతాలు, పింఛన్లు చెల్లించడానికే రాష్ట్ర ఆదాయం సరిపోతోందన్నారు. ?ప్రతి నెలా దాదాపు రూ. 95,000 కోట్ల నుంచి రూ. 99,000 కోట్లు కేవలం ఉద్యోగులు, వారి పింఛన్లకే వెచ్చిస్తున్నామని, ?గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీల భారం వల్ల మరో రూ.2,000 కోట్ల మేర కొరత ఏర్పడుతోందన్నారు. ?ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాలువలు, రోడ్లు, పాఠశాలల భవనాలు, పెద్ద ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తున్నామన్నారు. ?రూ. 70,000 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హైవేల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.?పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని, రాయలసీమలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. ?దేశంలోకి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే రావడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిపై ఉన్న నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. ?పుట్టపర్తి ప్రాంతంలో ఫైటర్ జెట్ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు ద్వారా రాబోయే 10 ఏళ్లలో వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని, ?కేవలం 21 రోజుల్లోనే తమిళనాడు నుంచి ఈ ప్రాజెక్టును మన రాష్ట్రానికి తీసొచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. ?ప్రజల కష్టాలను ఆలకించి, వారికి అందుబాటులో ఉండటమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ?రాబోయే 2029 ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో కూటమి జెండాను పునరావృతం చేసేలా ప్రతీ కార్యకర్త, నాయకుడు సమన్వయంతో కృషి చేయాలన్నారు. – అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ?సొంత ఊరిపై ఉన్న మమకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గారి చొరవ అభినందనీయమని, గ్రామంలోని సమస్యలను గుర్తించి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం శుభపరిణామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, 'పల్లె వండుగ 3.0' ద్వారా రూ.11,085 కోట్ల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, కాలువలు, వసతి సౌకర్యాలు, పంచాయతీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ గారి నాయకత్వంలో యువతకు 25 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, గత 26 నెలల కాలంలో రూ. 29 లక్షల కోట్ల అంచనాలతో పరిశ్రమలను ఆకర్షించి, ఇప్పటికే 7.50 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టామని, రాబోయే మూడేళ్లలో మిగతా 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. అనంతపురం జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద జిల్లాను చేర్పించడం ద్వారా ఏడాదికి దాదాపు రూ. 240 కోట్ల పైచిలుకు కేంద్ర నిధులు వచ్చేలా కృషి చేశామని, అలాగే 2014–19 మధ్య నిలిచిపోయిన రూ. 50 కోట్ల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులను తిరిగి రాబట్టేందుకు పార్లమెంట్‌లో గళం విప్పామన్నారు. అనంతపురం ప్రాంతాన్ని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రిలయన్స్ అనంత అంబానీ సహా వలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, తాడిపత్రి నుంచి వేగవ్ద్ ద్వారా దాదాపు లక్ష టన్నుల అరటి పండ్లను ముంబై పోర్టు మీదుగా ఇరాన్ దేశానికి ఎగుమతి చేసి రైతాంగానికి బాసటగా నిలిచామన్నారు. వక్క రాష్ట్రాల్లో మూన్నెళ్లకు ఒకసారి రూ. 1,200 పెన్షన్ ఇస్తుంటే, మన రాష్ట్రంలో నెలకు రూ. 4,000 చొప్పున ఒకటో తేదీ పొద్దున్నే ఇంటికే అందిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు గారు మొదటి సంతకంతో 16,000కు పైగా ఉపాధ్యాయ పోస్టులతో మెగా ఱూజ విడుదల చేశారన్నారు.ం– హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ అలంకరాయనపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు వాటర్ ప్లాంట్లు, బస్ షెల్టర్లు, సిసి రోడ్లు, బ్రిడ్జీలు వంటి అనేక మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. కన్న ఊరికి సేవ చేయాలనే ఎమ్మెల్యే ఎంఎస్.రాజు సంకల్పం ప్రశంసనీయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టి సర్వనాశనం చేశారన్నారు. కరువు పీడిత అనంతపురం జిల్లాలో సాగునీరు, తాగునీరు అందించేందుకు హంద్రీ–నీవా ప్రాజెక్టుకు రూ. 3,000 కోట్లకు పైగా వెచ్చించి కుప్పం వరకు నీళ్లను అందించడం జరిగిందన్నారు. అలాగే పుట్టపర్తిలో ఫైటర్ జెట్ విమానాల తయారీ కర్మాగారం, మదనపల్లెలో రిలయన్స్ సంస్థ ద్వారా రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గతంలో తెచ్చిన కియా పరిశ్రమ వల్ల జిల్లాలో వేలాది మంది యువతకు ఉపాధి లభించడమే కాకుండా భూముల ధరలు కూడా పెరిగాయని గుర్తుచేశారు. పోలవరం, అమరావతి నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు విశాఖపట్నంలో డేటా సెంటర్లు, ప్రొద్దుటూరులో రూ. 30,000 కోట్లతో జలజీవన్ మిషన్ కింద సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు. యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పీటిసి, మున్సిపల్ కౌన్సిలర్, కార్పొరేటర్, మేయర్ పదవులన్నింటిలోనూ కూటమి అభ్యర్థులను ఏకపక్షంగా గెలిపించి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. – గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, అన్ని నియోజకవర్గాల్లో పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఎక్కడ చూసినా సంక్షేమం, అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని రీతిలో, 5 కోట్ల జనాభా కలిగిన ఆంధ్రప్రదేశ్ వైపు దేశమంతా చూసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పాలన సాగుతోందన్నారు. ప్రజల జీవితాలు, పిల్లల చదువులు, భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో రూ. 4,000, రూ. 6,000, రూ. 10,000, రూ. 15,000 వరకు పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని స్పష్టం చేశారు. అలాగే ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం, పిల్లల చదువుల కోసం "తల్లికి వందనం'' వథకాన్ని మంత్రి లోకేష్ బాబు పర్యవేక్షణలో సమర్థవంతంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గానికి రూ. వందల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సింగనమల నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఉన్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలన్నింటినీ ఏకగ్రీవంగా గెలిపించి కూటమి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. – కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధికి మరియు రాష్ట్ర పురోగతికి చంద్రబాబు నాయుడి గారి కూటమి ప్రభుత్వమే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి దూరంగా ఉన్న అలంకరాయనిపేట గ్రామాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మరియు ఎమ్మెల్యే శ్రావణిల ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని కొనియాడారు. గడిచిన ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క గ్రామంలోనూ అభివృద్ధి జరగలేదని, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, మరియు వ్రధాని నరేంద్ర మోదీల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త శకంలోకి అడుగుపెట్టిందని అన్నారు. అనంతపురాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి వథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలతో పనిచేస్తున్నాయని తెలిపారు. – సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ సింగనమల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల వరిపాలనలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా వర్షం వస్తే దాటలేని పరిస్థితిలో ఉన్న అలంకరాయనిపేట వద్ద రూ. 3.50 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. దీనివల్ల స్థానిక రైతులు, విద్యార్థులు, వ్యాపారుల దశాబ్దాల సమస్య తీరనుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సింగనమల నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాం అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్ల కాలంలో సింగనమల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 3,000 కోట్ల భారీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక సహకారంతో నియోజకవర్గ రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. నిర్లక్ష్యానికి గురైన ఎంపిఆర్ ప్రాజెక్టుకు శాశ్వత పరిష్కారంగా రూ. 5.50 కోట్లతో మిడ్ పెన్నార్ మోదర్నైజేషన్ గేట్ల మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు నీళ్లు అందించే దిశగా చర్యలు వేగవంతం చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్లు, కెనాల్ పనులు, పాఠశాలలు మరియు ఆసుపత్రుల మరమ్మతులకు ప్రాధాన్యతనిచ్చామని, గత రెండేళ్లలో సింగనమల నియోజకవర్గ మౌలిక వసతులు, అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడి గారి సహకారంతో కోట్లాది వెచ్చించడం జరిగిందన్నారు. ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు (కొళాయిలు) అందించే దిశగా మొదటి విడత కింద రూ. 21 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి దూరదృష్టితో వ్యవహరిస్తున్నారని, మదనపల్లెలో రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో సహా 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సాంకేతికతను జోడించి వ్యవసాయం, ఉద్యానవన రంగాలను ఆధునీకరిస్తూ రైతు బిడ్డలకు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తూ "గ్రామ స్వరాజ్యం" దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, నియోజకవర్గ ప్రజలకు, కష్టపడిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. – మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తీవ్ర నిర్లక్ష్యానికి గురై, అభివృద్ధికి నోచుకోని అలంకరాయనిపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.?గ్రామాభివృద్ధిలో భాగంగా రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన బ్రిడ్జ్ నిర్మాణ పనులతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. వర్షాకాలంలో వంక పొంగి పొర్లడం వల్ల రైతులు, విద్యార్థులు, పక్క గ్రామాల ప్రజలు పడుతున్న రవాణా ఇబ్బందులను అధిగమించడానికి బ్రిడ్జ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుల వద్దకు వెళ్లి ఈ బ్రిడ్జ్ నిధులు సాధించామని, వచ్చే 5 నెలల కాలంలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు, వాటర్ ప్లాంట్లు, బస్ షెల్టర్లు, రూ. 39 లక్షలతో నూతన పాఠశాల భవనం, కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు భూమిపూజ నిర్వహించామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం మరియు ఈవో సహకారంతో గ్రామంలోని దేవుని మాన్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పరమశివుని ఆలయాల నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని వెల్లడించారు. – పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. గత చీకటి యుగం నుంచి బయటపడి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోదీ గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సహకారంతో రాష్ట్రం "స్వర్ణాంధ్రప్రదేశ్" లక్ష్యం వైపు వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. కేవలం సింగనమల నియోజకవర్గమే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధి ఒక స్పోర్టివ్, పాజిటివ్ పాలిటిక్స్ తో తమ నియోజకవర్గాలను పోటీపడి మరీ అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. ఒక పక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమాన్ని సమతుల్యంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. నందమూరి తారకరామారావు గారి ఆశయాలకు అనుగుణంగా "ప్రజలే దేవుళ్లు – సమాజమే దేవాలయం" అనే సిద్ధాంతంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సోలార్ ప్రాజెక్టులు, పుట్టపర్తి వద్ద ఏరోస్పేస్ ప్రాజెక్ట్, పెనుగొండలో కియా మోటార్స్ రూ. 13,000 కోట్ల పెట్టుబడులు మరియు హంద్రీనీవా, హెచ్ఎల్‌సి ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా కరువు ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకు కృషి జరుగుతోందని తెలిపారు.?పింఛన్ మొత్తాన్ని రూ. 3,000 నుంచి రూ. 4,000కి పెంచి, నెలాఖరుకల్లా క్రమం తప్పకుండా అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు మరియు అన్నదాత సుఖీభవ కింద రూ. 20,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ?భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో గానీ, ఇతర ఎన్నికల్లో గానీ రాష్ట్ర అభివృద్ధికి, పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసే ప్రభుత్వానికే మద్దతుగా నిలవాలన్నారు. – ఈ కార్యక్రమంలో ఎడిసిసి చైర్మన్ కేశవరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, నాయకులు వరిటాల శ్రీరామ్, ఆలం నరసానాయుడు, ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు మృతి...

-నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు...

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వంక శివారెడ్డి కుమారుడు వంక శ్రీధర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది... విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్యప్ప,కృష్ణారెడ్డి, బలరాం, సోమశేఖర్ రెడ్డి,మధుసూదన్



రెడ్డి, మంజునాథ్ రెడ్డి,సత్యనారాయణరెడ్డి, రామ్మోహన్ రెడ్డి,రామిరెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సంగమేశ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'.. 67 ఫిర్యాదుల స్వీకరణ

మదనపల్లె క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 05 :

మదనపల్లె లోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 67 పిర్యాదుల్లో భూ వివాదాలు 35, ఆర్థిక వివాదాలు 8, కుటుంబ వివాదాలు 9, న్యూసెన్స్ 5, పరిపాలనా సంబంధిత 2, సైబర్ 2, మరియు ఇతరాలు 6 ఉన్నాయి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను





అదనపు ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమానికి రాలేని వారు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు.

పాక్ క్రికెట్‌లో కీలక మార్పులు.. టీ20 కెప్టెన్‌పై వేటు!



-టీ20 జట్టులోనూ చోటు దక్కించుకోని సల్మాన్ -బాబర్ అజామ్‌కు సైతం టీ20 జట్టు మొండిచేయి వన్డే కెప్టెన్‌గా కొనసాగనున్న షహీన్ అఫ్రిది

పాకిస్థాన్ క్రికెట్‌లో కీలక మార్పు జరిగింది. టీ20 జట్టు కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. అంతేకాదు.. శ్రీలంకతో జరిగే మూడు టీ20ల సిరీస్‌కు అతడిని జట్టు నుంచి కూడా పక్కన పెట్టారు. అతడి స్థానంలో సాహిబ్‌జాదా ఫర్హాన్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించారు. శ్రీలంకతో టీ20 సిరీస్ శుక్రవారం రావల్పిండిలో ప్రారంభం కానుంది. సల్మాన్ నాయకత్వంలో పాక్ జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేదు. గతేడాది ఆసియా కప్ ఫైనల్లో భారత్ చేతిలో ఓడింది. 2026 టీ20 ప్రపంచకప్‌లోనూ సెమీఫైనల్‌కు చేరలేకపోయింది. మరోవైపు.. ఇటీవల ఆసియా క్రీడల్లో పాకిస్థాన్‌కు సాహిబ్‌జాదా ఫర్హాన్ నాయకత్వం వహించాడు. అయితే ఫైనల్లో భారత్ చేతిలో ఓడి రజత పతకంతో సరిపెట్టుకుంది. టీ20 జట్టులో మాజీ కెప్టెన్ బాబర్ అజామ్‌కు కూడా చోటు దక్కలేదు. 2026 టీ20 ప్రపంచకప్ తర్వాత పలువురు ఆటగాళ్లను పక్కన పెట్టి.. ఆసియా క్రీడల్లో రాణించిన వారికి సెలక్టర్లు అవకాశం ఇచ్చారు. భారత్‌తో ఆసియా క్రీడల ఫైనల్లో 96 పరుగులు చేసిన హసన్ నవాజ్ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అబ్దుల్ సమద్, మాజ్ సదాఖత్, అరాఫత్ మిన్హాస్, సుఫియాన్ మొకీమ్‌లకు కూడా టీ20 జట్టులో చోటు దక్కింది. పేసర్ నసీమ్ షా కూడా తిరిగి టీ20 జట్టులోకి వచ్చాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో పాక్ విజయంలో కీలక పాత్ర పోషించిన రజావుల్లాకు తొలిసారి వైట్‌బాల్ జట్లలో చోటు కల్పించారు. అయితే షహీన్ షా అఫ్రిది టీ20 జట్టులో లేడు. అక్టోబర్ 18 నుంచి ప్రారంభమయ్యే శ్రీలంక, ఇంగ్లండ్‌తో వన్డే ట్రై సిరీస్‌కు అతడే కెప్టెన్. టీ20 కెప్టెన్సీ నుంచి తప్పించిన సల్మాన్‌కు వన్డే జట్టులో మాత్రం చోటు దక్కింది.

'ఇండియా ఛాంపియన్స్' క్షమాపణ చెప్పాలట.. డబ్ల్యూసీఎల్ నుంచి పాక్ జట్టు ఔట్!

-గతేడాది పాక్‌తో ఆడేందుకు నిరాకరించిన భారత్

-అందుకు ఇప్పుడు క్షమాపణ చెప్పాలని పాక్ మెలిక

-పాక్ డిమాండ్‌ను తిరస్కరించిన డబ్ల్యూసీఎల్

-భారత ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గని టీమిండియా ఛాంపియన్స్

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌తో ఆడేందుకు నిరాకరించిన భారత మాజీ క్రికెటర్ల నిర్ణయంపై ఇప్పుడు మరోసారి చర్చ మొదలైంది. గత సీజన్‌లో పాక్‌తో మ్యాచ్ ఆడకుండా భారత్ తీసుకున్న నిర్ణయంపై క్షమాపణ చెప్పాలని పాకిస్థాన్ ఇప్పుడు డిమాండ్ చేసినట్లు సన్నిహిత వర్గాలను ఉటంకిస్తూ ఎన్‌డీటీవీ కథనం పేర్కొంది. నిఎన్డీటీవీ కథనం ప్రకారం... ఈ డిమాండ్‌ను 'వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్' (డబ్ల్యూసీఎల్) నిర్వాహకులు తిరస్కరించడంతో పాకిస్థాన్ ఛాంపియన్స్ ప్రస్తుత టోర్నీ నుంచి వైదొలిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో.. భారత జట్టు పాక్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించింది. ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయంలో భారత్ వెనక్కి తగ్గలేదు. దీంతో గత సీజన్‌లో ఇరు జట్ల మధ్య జరగాల్సిన గ్రూప్ మ్యాచ్ రద్దయింది. సెమీఫైనల్లోనూ భారత్ ఇదే వైఖరిని కొనసాగించింది. పాక్‌తో ఆడేందుకు భారత ఆటగాళ్లు మైదానంలోకి దిగకపోవడంతో పాకిస్థాన్ వాకోవర్‌తో ఫైనల్‌కు చేరింది. భారత జట్టులో యువరాజ్ సింగ్, సురేశ్ రైనా, హర్భజన్ సింగ్, పీయూష్ చావ్లా, యూసుఫ్ పఠాన్, రాబిన్ ఉతప్ప వంటి మాజీ ఆటగాళ్లు ఉన్నారు. ఈసారి టోర్నీలో పాల్గొనేందుకు పాక్ ఆటగాళ్లకు పీసీబీ ఎన్ఓసీలు ఇచ్చేందుకు అంగీకరించింది.

అయితే గత సీజన్‌లో తీసుకున్న నిర్ణయంపై భారత్ నుంచి లిఖితపూర్వక క్షమాపణ కోరింది. అంతేకాదు.. భారత ఆటగాళ్లు టోర్నీలో పాల్గొనకపోయినా అభ్యంతరం లేదని నిర్వాహకులు హామీ ఇవ్వాలని కూడా కోరింది. అయితే ఈ డిమాండ్లను డబ్ల్యూసీఎల్ నిర్వాహకులు అంగీకరించలేదు. దీంతో పాకిస్థాన్ ఛాంపియన్స్ టోర్నీ నుంచి తప్పుకుంది. దీనిపై డబ్ల్యూసీఎల్ మాత్రం 'అనుకోని పరిస్థితుల కారణంగా' పాక్ జట్టు వైదొలిగినట్లు ప్రకటించింది. ఏంటీ 'డబ్ల్యూసీఎల్'? 'వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్' (డబ్ల్యూసీఎల్) అనేది మాజీ అంతర్జాతీయ క్రికెటర్లతో నిర్వహించే టీ20 లీగ్. ఇందులో వివిధ దేశాలకు చెందిన మాజీ స్టార్ క్రికెటర్లు ఆయా దేశాల పేర్లతో జట్లుగా బరిలోకి దిగుతారు. భారత్ తరఫున యువరాజ్ సింగ్, సురేశ్ రైనా, హర్భజన్ సింగ్ వంటి మాజీ ఆటగాళ్లు ఆడుతున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఆటగాళ్లకు మరోసారి మైదానంలో అభిమానులను అలరించే అవకాశం కల్పించడమే ఈ లీగ్ ప్రధాన ఉద్దేశం.



అరటిపండు లేదా నారింజ.. బీపీ కంట్రోల్‌కు ఏది తినాలో తెలుసా?

-ఇంటర్నెట్ డెస్క్: అధిక రక్తపోటు ఉన్నవారు ఆహారం విషయంలో జాగ్రత్తగా

-ఉండాలి. సమతుల్య ఆహారంలో భాగంగా పండ్లను తీసుకోవడం మంచిది.

-ముఖ్యంగా పొటాషియం, ఫైబర్, ఇతర పోషకాలు ఎక్కువగా ఉండే పండ్లు

-ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు మంచిదా?

-నారింజ మంచిదా? అనే సందేహం చాలామందికి ఉంటుంది.

అరటిపండులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. నారింజలో విటమిన్ సి, ఫైబర్‌తో పాటు ఫ్లేవనాయిడ్లు వంటి సహజ పోషకాలు ఉంటాయి. అయితే ఈ రెండింటిలో ఒకదానిని మాత్రమే ఎంచుకోవాల్సిన అవసరం లేదు. రెండింటినీ సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు.

-బీపీకి పొటాషియం ఎందుకు అవసరం?

శరీరంలో సోడియం స్థాయిని సమతుల్యం చేయడంలో పొటాషియం సహాయపడుతుంది. అదనపు సోడియంను మూత్రం ద్వారా బయటకు పంపడంలో, రక్తనాళాలు సక్రమంగా పనిచేయడంలో ఇది ఉపయోగపడుతుంది. అందుకే బీపీ నియంత్రణకు అనుకూలమైన ఆహారంలో పొటాషియం ఉండే వండ్లకు ప్రాధాన్యం ఉంటుంది. అరటిపండులో పొటాషియం ఎక్కువ ఒక మధ్యస్థ పరిమాణం ఉన్న అరటివండులో సుమారు 400 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. అయితే పండు పరిమాణాన్ని బట్టి ఈ మొత్తం మారవచ్చు. బీపీని నియంత్రించుకోవడానికి అవసరమైన పొటాషియంను ఆహారం ద్వారా పొందడంలో అరటిపండు ఉపయోగపడుతుంది. అయితే కేవలం అరటివండ్లు తినడం వల్లే బీపీ తగ్గుతుందని చెప్పలేం.

-నారింజలోనూ ముఖ్యమైన పోషకాలు

అరటివండుతో పోలిస్తే నారింజలో పొటాషియం కొంత తక్కువగా ఉండవచ్చు. అయితే ఇందులో విటమిన్ సి, ఫోలేట్, ఫ్లేవనాయిడ్లు వంటి అనేక పోషకాలు ఉంటాయి. విటమిన్ సి శరీరంలోని యాంటీఆక్సిడెంట్ వ్యవస్థకు సహాయపడుతుంది. నారింజను జ్యూస్‌గా కాకుండా పండుగా తింటే




ఫైబర్ కూడా లభిస్తుంది.

-మరి అరటిపండా.. నారింజా?

బీపీ ఉన్నవారు ఈ రెండింటిలో ఒకదానినే ఎంచుకోవాల్సిన అవసరం లేదు. అరటిపండు ద్వారా పొటాషియం లభిస్తే.. నారింజ ద్వారా విటమిన్ సి, ఫైబర్, ఇతర పోషకాలు లభిస్తాయి. అరటిపండు, నారింజతో పాటు యాపిల్, కివీ, వుచ్చకాయ, అవకాడో వంటి పండ్లను కూడా వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవచ్చు పండ్లు తింటేనే బీపీ అదువులోకి వస్తుందా? కేవలం అరటిపండ్లు లేదా నారింజ తినడం వల్ల అధిక రక్తపోటు పూర్తిగా నియంత్రణలోకి రాదు. ఉప్పు తక్కువగా తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా ముఖ్యమే. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి.

డయాల'సిక్'.. చేర్యాల ప్రభుత్వాస్పత్రిలో అందని సేవలు

చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కాగితాలకే పరిమితమైంది. మంజూరై నెలలు గడుస్తున్నా సేవలు ప్రారంభానికి నోచుకోకపోవడంతో కిడ్నీ బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా ప్రభుత్వం సెంటర్ కేటాయించినా, అధికారులు చర్యలు వేగవంతం చేయకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల హామీలు అమలుకు నోచుకోకపోవడంతో బాధితుల ఆశలు అడియాసలవుతున్నాయి. ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు, పెయిన్ కిల్లర్ల అధిక వినియోగం వంటి కారణాలతో రోజురోజుకూ డయాలసిస్ బాధితుల సంఖ్య పెరుగుతోంది. చేర్యాల పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో సుమారు 50 మందికిపైగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. స్థానికంగా సేవలు అందుబాటులో లేకపోవడంతో వీరంతా రెండు రోజులకు ఒకసారి సిద్దిపేట, గజ్వేల్, జనగామ, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఆస్పత్రులకు వెళ్లినా బెడ్లు ఖాళీ లేక, స్లాట్ టైమ్ దాటిపోవడంతో రాత్రింబవళ్లు పడిగాపులు కాయాల్సి వస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



-రూ.8 కోట్లతో భవనం పూర్తయినా..

గ్రామీణ ప్రాంత ప్రజల అవసరార్థం గత ప్రభుత్వ హయాంలో చేర్యాలలో రూ.8 కోట్లకు పైగా వ్యయంతో నూతన ఆస్పత్రి భవనాన్ని నిర్మించారు. డయాలసిస్ నిర్వహణకు అవసరమైన కనీస వసతులు కూడా కల్పించారు. గతేడాది నవంబరులో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భవనాన్ని ప్రారంభించారు. ఆ సమయంలోనే డయాలసిస్ సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ హైమావతితో పాటు

వైద్యాధికారులను ఆదేశించారు. ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో పనులు మూలనపడ్డాయి.

-అలసత్వంతో జాప్యం

జిల్లా పరిధిలోని నంగునూరు, చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేసింది. ఈ మేరకు అధికారులు సమీక్షలు నిర్వహించినప్పటికీ, ఆ తర్వాత పర్యవేక్షణ కొరవడటంతో ప్రక్రియ నిలిచిపోయింది. ఇటీవల సరైన సమయానికి వైద్యం అందక పలువురు బాధితులు అస్వస్థతకు గురై మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. చేర్యాల ఆస్పత్రిలో డయాలసిస్ సేవలను అందుబాటులోకి తేవాలని బాధితులు కోరుతున్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710